# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 29-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 216 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## అక్రమంగా బంగారం తరలిస్తున్న ముఠా అరెస్ట్

హైదరాబాద్,సెప్టెంబర్28( నిజం చెపుతాం

కోయంబత్తూరు నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా బంగారం తరలిస్తున్న ముఠాను డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 4.7 కేజీల విదేశీ బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## రచయిత్రి బొజ్జా విజయభారతి కన్నుమూత

హైదరాబాద్,సెప్టెంబర్28( నిజం చెపుతాం

ప్రముఖ రచయిత్రి బొజ్జా విజయభారతి కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు.

# అన్ని సేవలు కలిపి డిజిటల్ కార్డులు

### మహిళల పేరుతో జారీకి సిఎం రేవంత్ ఆదేశం

- రేసన్ కార్డు వివరాల ఆధారంగా రూపకల్పన
- మహిళల పేరుతో జారీకి సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్28 నిజం చెపుతాం

ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డుల స్థానంలో అన్ని సేవలనూ కలిపి ఒకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై సిఎం రేవంత్ సమీక్షించి పథకాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలని సూచిచారు. ఈ క్రమంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ, విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం జారీ చేసే ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలున్నింటినీ కార్డు వెనుక పొందుపర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ డేటా ఆధారంగా ఫ్యామిలీ



డిజిటల్ కార్డుల జారీ కోసం కుటుంబాలను నిర్దారిస్తామని పేర్కొన్నారు. అక్టోబర్ 3వ తేదీ నుండి పైలెట్ ప్రాజెక్ట్‌గా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ కార్డులోనే రేషన్, ఆరోగ్య, ఇతర పథకాలకు సంబంధించి లబ్దిదారుల వివరాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతి కుమారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తాం

### ఎన్నికల ప్రచారంలో ప్రియాంక హామీ

శ్రీనగర్,సెప్టెంబర్28( నిజం చెపుతాం

:కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని ఆ పార్టీ నేత ప్రియాంక గాంధీ వాద్రా తెలిపారు. దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రాజేయడానికి జమ్మూకశ్మీర్‌ను ఓ పావుగా భాజపా వాడుకుంటోందని ఆరోపించారు. జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో భాగంగా ఇక్కడి నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో శనివారం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మోదీ, అమిత్ షాపై విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్ పట్ల కాంగ్రెస్‌కు స్పష్టమైన విధానం ఉందని ప్రియాంక గాంధీ అన్నారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని చెప్పారు. దర్బార్ సంప్రదాయాన్ని (సీజన్ వారీగా జమ్మూ, శ్రీనగర్ మధ్య ప్రభుత్వ కార్యాలయాల మార్పిడి) పునరుద్ధరిస్తామని చెప్పారు. జమ్మూకశ్మీర్ పౌరుల హక్కులను కాపాడుతామని, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హమీ ఇచ్చారు. తన నాన్నమ్మ ఇందిర గాంధీకి జమ్మూకశ్మీర్‌తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆమె హత్య కావడానికి నాలుగైదు రోజుల ముందు కశ్మీర్ అందాలను చూడాలనుకుంటున్నట్లు తమతో పేర్కొన్నారని ప్రియాంక ఈ సందర్భంగా పేర్కొన్నారు. 'మీకు రాష్ట్ర హోదా కావాలంటే తమకు ఓటేయండని అమిత్‌షా అడుగుతున్నారు. వాస్తవానికి రాష్ట్ర హోదా తీసుకున్నదే వారు. ఇదెలా ఉందంటే.. టీవీ ఎత్తుకెళ్లిన వారే 'టీవీ కావాలంటే నన్ను అడగండి' అన్నట్లు ఉంది' అని ప్రియాంక గాంధీ ఎద్దేవాచేశారు. జమ్మూకశ్మీర్‌పై ప్రధాని మోదీకి ఏమాత్రం ప్రేమ లేదని, వారి సమస్యలు ఆయనకు పట్టవని విమర్శించారు. తమ రాజకీయ చదరంగంలో జమ్మూకశ్మీర్ అనేది ఒక పావు మాత్రమేనని విమర్శిచారు. దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి జమ్మూకశ్మీర్ అంశాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు.

# డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశ్యం లేక తిరుమల పర్యటన రద్దు

### పూటకో మాట మాట్లాడడం జనగ్‌కు అలవాటే

### హోంమంత్రి అనిత ఘాటు విమర్శలు



గుంటూరు,సెప్టెంబర్28 నిజం చెపుతాం

డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే జగన్ తిరుమల పర్యటనను ఆపేసుకున్నారని ఏపీ హోంమంత్రి అనిత ఆరోపించారు. శనివారం ఉదయం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పూటకో మాట జగన్‌కు బాగా అలవాటుగా మారిందని విమర్శించారు. జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారని, నోటీసులు ఇచ్చారంటూ అబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు. అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని దుమ్మెత్తిపోశారు. ఒక్క నాయకుడినైనా గృహనిర్బంధం చేశారా అని ప్రశ్నించారు. జగన్‌ను రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదే అని అన్నారు. తిరుమలకు వెళ్లడానికి జగన్‌కు ఇష్టం లేదనీ, డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే పర్యటన ఆపేసుకున్నారనీ అనిత అన్నారు. పూటకో మాట జగన్‌కు బాగా అలవాటుగా మారిందని అనిత విమర్శించారు. జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారు. నోటీసులు ఇచ్చారంటూ అబద్దాలు చెబుతున్నారు. అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. ఒక్క నాయకుడినైనా గృహనిర్బంధం చేశారా ఆయన్ను రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదే? తిరుమల వెళ్లేందుకు జగన్‌కు ఇష్టం లేదు.



# కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది

### హైడ్రా కూల్చివేతల్లో అంతా హిందూ బాధితులే

### కేంద్రమంత్రి బండి సంజ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,సెప్టెంబర్28 నిజం చెపుతాం )

చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై ఫోకస్ పెట్టిన హైడ్రా జెట్‌స్పీడులో కూల్చివేతలు చేపట్టింది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పేదలకు చెందిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా తీరుపై కేంద్ర మంత్రి స్వయంగా పాట పాడి వినిపించారు. 'పారాణి ఇంకా ఆరలేదు. తోరణాల కల వాడనేలేదు అంటూ పాట పాడి సెటైర్లు విసిరారు. ఇప్పటి వరకు జరిగిన కూల్చి వేతలన్నీ హిందువులవే అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ముస్లింలకు సంబంధించిన ఏ ఒక్క బిల్డింగ్ కూల్చలేదన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోందని అన్నారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ హైడ్రా నిర్ణయం వల్ల పేదలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. రేపు మూసీ వల్ల పేద ప్రజలకు తీరని అన్యాయం జరగనుందన్నారు. మూసి పేరిట లేని ఇబ్బందులు తెస్తున్నారని తెలిపారు. గతంలో ఒకాయన ఇలా అని ఫామ్ హౌస్ లో పడుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. జీతాలు ఇవ్వడానికి, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలకు డబ్బులు లేవని.. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఒకటే గతి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతోందంటూ కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

# మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

- పేదల కన్నీళ్లపై అభివృద్ధి ఎలా సాధ్యం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,సెప్టెంబర్28 నిజం చెపుతాం )

మూసీలో గోదావరి నీళ్లు పారిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. పేద, మధ్య తరగతి ప్రజల కన్నీళ్లు పారిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలని, వారి గోసలు కాదని చెప్పారు. పేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటని ప్రశ్నించారు. మీ సోదరుడికి నోటీసులు ఇచ్చి, పేదల ఇంటికి బుల్డోజర్లు పంపుతారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితులతో హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదల ఇండ్లు కూల్చి మూసీపై పెద్ద భవనాలకు అనుమతి ఇస్తామంటున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం బాధితుల వద్దకు వస్తుందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలను ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. సీఎం రేవంత్ అనాలోచిత నిర్ణయాలతో పాలన చేస్తున్నారని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న అంశంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రజలు రోగాలబారిన పడుతున్నప్పుడు వాటిపై దృష్టి పెట్టే ఆలోచన ముఖ్యమంత్రి చేయలేదని విమర్శించారు. హైదరాబాద్ ఖ్యాతిని సీఎం రేవంత్ దెబ్బ తీస్తున్నారని చెప్పారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించిన తర్వాతే మూసీపై ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కూకటపల్లిలో హైడ్రా బాధితురాలు బుచ్చమ్మది ఆత్మహత్య కాదని, అది రేవంత్ రెడ్డి చేసిన హత్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముగ్గురు బిడ్డలకు ఇల్లు కట్టించి పెండ్లిళు చేసిందని, ఆ ఇల్లు కూలగొడితే తన బిడ్డల భవిష్యత్తు ఏం అవుతుందని బాధతో ఆత్మహత్య చేసుకుందని వాపోయారు. మొన్న కూడా ఒక ఆమె ఇల్లు కూలకొట్టే సరికి గుండె పోటుతో చనిపోయిందన్నారు. ఇవ్వన్నీ రేవంత్ రెడ్డి పిచ్చి నిర్ణయాల వల్లే జరుగుతున్నాయన్నారు.




రాహుల్ గాంధీ హర్యానా ఎన్నికల ప్రచారంలో బుల్డోజర్ రాజ్ నహీ చలేగా అంటూ ప్రచారం చేస్తున్నాడని, మరి తెలంగాణలో ఏం జరుగుతున్నదని ప్రశ్నించారు. నేడు తెలంగాణలో కూడా బుల్డోజర్ రాజ్యం నడుస్తుందన్నారు. ముందు తెలంగాణకు వచ్చి బుల్డోజర్లు ఆపి ఆ తరువాత బుల్డోజర్ రాజ్ నహీ చలేగా అంటూ ఇక్కడ ప్రచారం చేయాలన్నారు. హైడ్రా బాధితులంతా తమ కుటుంబ సభ్యులని, మీకోసం తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడు తెరిచే వుంటాయన్నారు. ఎప్పుడైనా రావచ్చుని, తాము మీ వెంటే ఉంటామని భరోసానిచ్చారు. బాధితులకు రక్షణ కవచంలా ఉంటామని చెప్పారు. లీగల్ సెల్ బాధితులకు అండగా ఉంటుందని చెప్పారు. హైదరాబాద్ మహానగరంలో చెరువులు,నాలాలను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. నగర వ్యాప్తంగా వేలాది ఇళ్లను ఇప్పటికే నేలమట్టం చేసింది. దీంతో లక్షలాది మంది బాధితులుగా మారారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలను కలిసి.. తమ గోడు చెప్పుకునేందుకు వారంతా శనివారం ఉదయం ఆ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్‌రావుతోపాటు సబితా ఇంద్రారెడ్డికి వారు.. తమ గోడు వినిపించారు. ఈ సందర్భంగా వారి ఆవేదన విన్న హరీశ్‌రావు కాస్తా ఎమోషనల్ అయ్యారు. బీఆర్ఎస లీగల్ సెల్ మీకు అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా బాధితులకు వారు హామీ ఇచ్చారు. మరోవైపు అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో బాధితులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. హైడ్రా తమ ఇళ్లను సైతం కూల్చివేస్తారనే భయంతో కూకట్‌పల్లిలోని నల్ల చెరువుకు చెందిన బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంది. తమ ఇళ్లను హైడ్రా కూల్చివేస్తుందని భయంతో సదరు మహిళ బలవన్మరణానికి పాల్పడింది. గతవారం నల్ల చెరువులో నిర్మాణాలను హైడ్రా కూల్చివేసిన సంగతి తెలిసిందే. స్థానికంగా 20 ఇళ్లకు ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. దీంతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంది. ఇక ఈ ఘటనపై హైడ్రా చీఫ్ ఎవి రంగనాథ్ స్పందించారు.

## తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్28,(నిజం చెపుతాం):

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ఎంతగానో బాగున్నాయని,రైతు పక్షపాతి రైతు బాంధవుడు అని సబ్బండ వర్గాలకు న్యాయం చేస్తున్నారని రైతు రుణమాఫీ,చేనేత రుణమాఫీ పేద ప్రజలకు గొప్ప వరమని హైదరాబాదులో హైడ్రా వల్ల కబ్జాదారులకు వణుకువచ్చిందని గత ప్రభుత్వ పాలకులు కావాలని గొడవ చేస్తున్నారు అని అన్నారు.రాష్ట్రాన్ని అన్ని రకాలుగా

అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అన్ని రకాలుగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెల్లా మార్కండేయ,దేప ప్రవీణ్ రెడ్డి,కొత్త విజయకుమార్,తదితరులు,పాల్గొన్నారు.

## అర్ధిక సహాయం అందజేత



వలిగొండ సెప్టెంబర్ 28 (నిజం చెబుతాం)

మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి స్వామి చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులకి ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి శనివారం 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజెఆర్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## మతోన్మాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తేనే అదే భగత్ సింగ్ కు నిజమైన నివాళి

ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపధ్యక్షులు కాసుల నరేష్

ఆలేరు సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం)





యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఎస్ ఎఫ్ ఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ మాట్లాడుతూ నూనూగు మీసాల ప్రాయంలో దేశం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ దేశానికి ఆదర్శం అని సెంట్రల్ లో ఉన్న బీజేపీ ప్రభుత్వం మత ఘర్షణలకు దారి తీసే విధంగా ఆలోచనలు ఉన్నాయని అన్నారు.నూతన విద్యా విధానం తీసుకువచ్చి అందులో మతాన్ని అంటించే విధంగా చేస్తున్నారని దేశం లో పూర్తిగా మతోన్మాదాన్ని నిర్మూలిస్తేనే భగత్ సింగ్ కు మనం ఇచ్చే నిజమైన నివాళి అనిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు కాముని ప్రణయ్,సభ్యులు చింతకింది మల్లికార్జున్,మద్దెల సాయి,గణేష్,కళాశాల విద్యార్థులు కల్యాణి,స్వాతి,లేఖన,మౌనిక,కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి





ఆలేరు సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం)

భగత్ సింగ్ 117వ జయంతి పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రజాసంఘాల భవనంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ పట్టణ అధ్యక్షులు కార్యదర్శి వడ్డేమాన్ విప్లవ్,బోనగిరి గణేష్,నాయకులు మాదాని నవీన్,మొరగాడి మౌర్య,కొన్న భరత్,కడియం గణేష్,రాజు,మహేష్,అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాందీశీకుల భూములకు, ప్రభుత్వ భూములకు, అటవీ భూములకు పరిశీలన... .



జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ.

తిరుమలగిరి( సాగర్) సెప్టెంబర్ 28 (నిజం న్యూస్)

మండలలోని భూ సమస్యల పైనా పైలేట్ ప్రాజెక్ట్ భాగంగా వివిధ సర్వే నెంబర్ 12, 14,28, 60, 222, లో కాంధీశీకుల భూములు, ప్రభుత్వ భూములు, అటవీ భూములను జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఏభూములైన కాస్తూ, ఖబ్జా లో ఉన్నా రైతులందరికి పట్టాలు అందజేస్తామన్నారు.ఇప్పటి వరకు చేసిన భూ సర్వే గురించి చర్చించి, చేయని సర్వే నెంబర్ లో ఎంజాయ్ మెంట్ సర్వే చేయాలని సర్వేయర్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాధ సుబ్రమణ్య, ల్యాండ్ రికార్డు %ూాణ% శ్రీనివాస్, %ణ×% రమణయ్య, యువజన కాంగ్రెస్ నేత మేరావత్ మునినాయక్,శ్రీను నాయక్, పరమేష్ నాయక్, బిచ్యాలు నాయక్, పలువురు సర్వేయర్ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జంగాల కాలనీ ప్రజలను ఆర్డిఓ ఎమ్మార్వో వేధింపులు ఆపాలి



బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న వాళ్ల మీద నా కఠిన చర్యలు తీసుకోవాలి

నెల్లికంటి సత్యం సిపిఐ జిల్లా కార్యదర్శి

మునుగోడు సెప్టెంబర్ 28 (నిజం న్యూస్): గత 30 సంవత్సరాలుగా మునుగోడు లోని 78 సర్వే నెంబర్లు అతిపెద బుడగజంగాలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వాళ్లను చండూరు ఆర్డీవో మునుగోడు ఎమ్మార్వో వేధిస్తూ గుడిసెలను తొలగిస్తామని భయభ్రాంతులు చేయడాన్ని మానుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికండి సత్యం అన్నారు. శనివారం రోజున మునుగోలులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుడిగజంగాలు తమకు ఇచ్చినటువంటి ఇంటి పన్ను రసీదులతో సహా తీసుకొని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కబ్జా పెట్టి మడిగలు వ్యాపార సముదాయాలు నిర్వహిస్తున్న వారి మీద చర్య తీసుకోకుండా పొట్టకూటి కోసం బ్రతికే బుడిగజంగాలని వేధింపులు చేస్తున్న ఆర్డిఓ ఎమ్మార్వో పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు ఎన్నో సంవత్సరాలుగా జీవిస్తున్న పేదల గుడిసెలను తొలగించాలని నిర్ణయాన్ని ఉపసంధించుకోవాలని డిమాండ్ చేశారు ఆ భూమిలో ఎవరైనా వ్యాపార సముదాయాలు నిర్వహించే వారి మీద చర్య తీసుకుంటే ఎవరికి అభ్యంతరం లేదు కానీ పేదవాలని హింసిస్తే ఏం చేస్తే సిపిఐ పార్టీ పేద వాళ్లకు అండగా నిలబడటం అని వాళ్ళ గుడిసెలను ఏమాత్రం కూడా తొలగిస్తే సహించమని హెచ్చరిక చేశారు ఆల్రెడీ గ్రామపంచాయతీకి వెళ్లి పట్టా సర్టిఫికెట్లు పొందినారు ఇంటి పన్ను కూడా కడుతున్న వాళ్ళు ఉన్నారు ఎవరైనా గుడిసెలు వేసుకున్న వాళ్లు మిగతా వాళ్ళకి కూడా క్రమబద్ధీకరణ చెయ్యాలని డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ పార్టీ మద్దతు వారికి అండగా నిలబడతామని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో బుడిగ జంగాల ప్రజలు సిపిఐ నాయకులు చాపల శీను, టి వెంకటేశ్వర్లు, ముత్తయ్య, బండా శంకరు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు...

## హైడ్రా పేరిట సామాన్యుల ఇళ్ల కూల్చివేత ఆపాలి:



**అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి.. లింగంగౌడ్**

మిర్యాలగూడ సెప్టెంబర్ 28 (నిజం న్యూస్)

హైడ్రా పేరుతో సామాన్య ప్రజల ఇళ్లను కూల్చడం అన్యాయమని, ఈ చర్యల వెనుక ఉన్న అధికారులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “పేద మరియు మధ్య తరగతి ప్రజలు కూలినాలీ చేసుకొని రూపాయి రూపాయి కూడబెట్టుకొని కట్టుకున్న ఇళ్లను కూల్చడం సరికాదు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ పరిధిలో ఉన్న లేఔట్లకు అనుమతులు ఇచ్చిన హెచ్ఎండిఏ అధికారులు, ఇళ్ళు నిర్మించేందుకు అనుమతులు ఇచ్చిన అధికారులను అరెస్ట్ చేసి విచారణ జరిపించి వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం” అని వ్యాఖ్యానించారు.ప్రభుత్వం ధనవంతులు, కాంట్రాక్టర్లు, రాజకీయ పలుకుబడి ఉన్నవారిని వదిలి సామాన్యులను లక్ష్యంగా చేసుకోవడంపై తీవ్ర విమర్శలు చేస్తూ, హైడ్రా పేరుతో ఇబ్బందులు పెడితే తీవ్ర ఆందోళనలు తప్పవని లింగంగౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గాదగోని మహేశ్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



మునుగోడు సెప్టెంబర్ 28 (నిజం న్యూస్): మునుగోడు మండలంలోని చోల్లేడు గ్రామానికి చెందిన శివరాత్రి రాజమ్మ శనివారం తెల్లవారుజామున హార్ట్ ఎటాక్ తో మృతి చెందారు. మృతురాలు కుటుంబ ఆర్థిక పరిస్థితుల రీత్యా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగపాక రవి, మాజీ సర్పంచ్ జనిగల మహేశ్వరి సైదులు, మాజీ ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య, మిల్క్ సెంటర్ చైర్మన్ జనిగల ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగూరి అశోక్, కదిరే లింగయ్య, మదాసు ముసలయ్య తదితరులు పాల్గొన్నారు...

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు: హమీద్ షేక్



మిర్యాలగూడ సెప్టెంబర్ 28 (నిజం న్యూస్)

మహాత్మా గాంధీ జయంతి (అక్టోబర్ 2) సందర్భంగా మిర్యాలగూడలోని పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహిస్తున్నట్లు స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, ప్రముఖ సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ ప్రకటించారు. ఈ పోటీల్లో 3 నుంచి 5వ తరగతుల విద్యార్థులు గాంధీ చిత్రలేఖనంలో, 6 నుంచి 10వ తరగతుల విద్యార్థులు గాంధీపై వ్యాస రచనలో పాల్గొనవచ్చు.చిత్రలేఖనం: 3–5 తరగతుల విద్యార్థులు ఏ-4 సైజ్ పేపర్ పై మహాత్మా గాంధీ చిత్రాన్ని క్రేయాన్స్, కలర్ పెన్సిల్స్ లేదా స్కెచ్ పెన్స్ ఉపయోగించి చిత్రీకరించాలి. ప్రతి ఎంట్రీపై విద్యార్థి పేరు, తరగతి, తండ్రి పేరు, సెల్ నెంబర్, పాఠశాల పేరు వివరాలను పొందుపరచాలని సూచించారు. వ్యాస రచన: 6–10 తరగతి విద్యార్థులు “భారతదేశ స్వాతంత్ర్య సముపార్జనలో మహాత్మా గాంధీ పాత్ర” అనే అంశంపై 6 పేజీలలోపు వ్యాసాన్ని రాసి తమ పాఠశాల ఉపాధ్యాయుల ధ్రువీకరణతో సమర్పించాలి. వ్యాసాల పై భాగంలో విద్యార్థి పేరు, తరగతి, తండ్రి పేరు, ఫోన్ నెంబర్, పాఠశాల వివరాలను రాయాలని సూచించారు.ఎంట్రీలు సమర్పణ: న్యూ మున్సిపల్ కాంప్లెక్స్, డైమండ్ బేకరీ పక్కన ఉన్న ఎంఎస్ మొబైల్స్ వద్ద అక్టోబర్ 2 సాయంత్రం 7 గంటలలోపు చిత్రలేఖనం, వ్యాస రచనలను అందించాలి.హమీద్ షేక్ ఈ పోటీల్లో ఉత్తమ ఎంట్రీలను ఎంపిక చేసి జ్ఞాపికలు, పతకాలను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు.

## భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు - మిర్యాలగూడలో ఘనంగా నిర్వహణ

మిర్యాలగూడ సెప్టెంబర్ 28 (నిజం న్యూస్)



హౌసింగ్ బోర్డులోని నేతాజీ హై స్కూల్ లో ఈ రోజు భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ కో-కన్వీనర్ దాసరాజు జయరాజు మరియు మరో కో-కన్వీనర్ చేగొండి మురళి యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, “ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో అమరుడైన భగత్ సింగ్ వంటి స్వాతంత్ర సమరయోధుల జీవన గాథలను చదివి స్ఫూర్తి పొందాలి” అని విద్యార్థులకు తెలిపారు.చేగొండి మురళి యాదవ్ మాట్లాడుతూ, “భగత్ సింగ్ ఒక విశిష్ట వ్యక్తి, యౌవన దశలోనే దేశసేవకు అంకితమై, బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచి తన ప్రాణాలను అర్పించారు. ఆయన త్యాగం భారత స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది యువతకు ప్రేరణగా నిలిచింది. దేశ స్వాతంత్రం కోసం చేసిన అలుపెరుగని పోరాటం, ఆత్మవిశ్వాసం ప్రతి భారతీయ యువకుడికి ఆదర్శం” అని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీమ్లా నాయక్, నూరి అలివేలు, సునీత, కళ్యాణి, జబీన్, నందిని తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు భగత్ సింగ్ పోరాటాన్ని గమనించి, ఆత్మవిశ్వాసంతో దేశ సేవలో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.

## జయంతి సభలో భాగంగా భగత్ సింగ్ సేవలకు నివాళులు





మిర్యాలగూడ సెప్టెంబర్ 28 (నిజం న్యూస్).

ˇవతంత్ర పోరాట యోధుడు, భారతమాత ముద్దుబిడ్డ కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లాలో ఏఐఎఫ్‌డీవై (అఖిల భారత లోక్ దళ యువజన సంఘం) మరియు ఏఐఎఫ్‌డీఎస్ (అఖిల భారత లోక్ దళ సంఘం) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జయంతి సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీవై జిల్లా అధ్యక్షుడు వస్కుల కిరణ్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా అధ్యక్షుడు పోతుగంటి కాశి, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి వస్కుల భరత్, ఏఐఎఫ్‌డీవై, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా నాయకులు అనుక్, మహేష్, ప్రశాంత్, హరీష్, మురళి, వినయ్, ప్రేమ్ కుమార్, సందీప్, ఇమ్మానియల్, గణేష్ పాల్గొన్నారు.

సభలో భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ, దేశ సేవలో ఆయన చేసిన త్యాగాలు, ప్రజలకు ఇచ్చిన ప్రేరణ గురించి ప్రసంగాలు నిర్వహించబడ్డాయి. నాయకులు భగత్ సింగ్ ఆదర్శాలను పాటించి, సమాజాన్ని మార్గనిర్దేశం చేయాలంటూ పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## మహిళా హక్కుల కోసం ఉద్యమించాలి:బట్టుపల్లి అనురాధ





రాజాపేట,సెప్టెంబర్ 28(నిజంచెపుతాం)

రాజాపేట మండల కేంద్రంలో బీడీ కాలనిలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ హాజరై మాట్లాడుతూ. మహిళలకు అనేక రకాల చట్టాలు ఉన్నపటికీ నేటికీ లైగింక వేధింపులు,దాడులు, దౌర్జన్యాలు,హత్యలు పెరుగుతున్నాయని అన్నారు.మహిళా హక్కుల కోసం ప్రతి మహిళ ఉద్యమంలోకి రావాలని అన్నారు.మహిళలకు పెను బారమైతున్న నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టాలని ,ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్ఠం చేయాలని, ఇండ్లు లేని వారికి ఇంటి స్థలాలు ఇచ్చి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐద్వా నూతన పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యకులుగా ఆగుళ్ళ విజయ, కార్యదర్శి గా గంగోళ్ళ శాలిని,ఉపాధ్యక్షురాలు సిరియా రాణి ,సహాయ కార్యదర్శిగాపబ్బోజు రజిత,కోశాధికారిగా తాలపల్లి కీర్తన,ఐద్వా సీనియర్ నాయకురాలు పబ్బొజు రాధమ్మ,ఉట్కూరి మాధవి, శోభ,రత్నమ్మ,యాదమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు



మిర్యాలగూడ సెప్టెంబర్ 28 (నిజం న్యూస్)

మున్సిపల్ చైర్మన్, తిరునగరు భార్గవ్ గారి జన్మదినం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, కోకన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, 28వ వార్డ్ కౌన్సిలర్ ఖాదర్, 41వ వార్డ్ కౌన్సిలర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “గంగాధర్ దగ్గర నుంచి వారి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి మిర్యాలగూడకు చేసిన సేవలు ఎంతో ప్రముఖంగా ఉన్నాయి. వారి కుటుంబం స్వాతంత్ర్యోద్యమంలో కూడా భాగస్వామ్యం అయి, అనేక సంఘటనలలో ప్రజల కోసం పోరాడింది” అన్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా, వివిధ నాయకులు మరియు మిత్రులు కూడి, మరింత అనుబంధం ఏర్పరచుకుంటూ, అందరినీ ఆదరించి, పుష్పగుచ్చాలు అందించారు.ఇది నిజంగా ఒక సంతోషకరమైన సందర్భం మరియు మిర్యాలగూడ సమాజానికి ఎంతో ప్రాధాన్యం కలిగి ఉంది.

## పత్తి పంటపై అవగాహన సదస్సు

చింతపల్లి సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం):

మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో శనివారం తిరుమల పత్తి లేజర్ రాటకొండ నరేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో అక్షయ్ సాయి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమాన్యం హైదరాబాద్ వారు నాదిరి జంగయ్య పొలంలో రైతు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు





సదస్సులో కంపెనీ యాజమాన్యం సంకల్ప సింగం సీడ్స్ ( విత్తనాల గురించి) రైతులకు వివరించారు.ఈ విత్తనాలు వేయడం వలన అధిక పంట దిగుబడి నిస్తుందని చెట్టుకు 60 నుంచి 80 కాయలు కాస్తుందని ఈ సందర్భంగా రైతులకు తెలిపారు.రైతులు వచ్చే ఏడాది సింగం సీడ్స్ విత్తనాలు పత్తి అత్యధిక దిగుబడిన పొందాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చంద్రన్న, నరసింహ,వెంకన్న,కుర్మేడు సమీప గ్రామాల రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవసేవే మాధవ సేవ



వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

మిర్యాలగూడ సెప్టెంబర్ 28(నిజం న్యూస్)

మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపాడు గ్రామానికి చెందిన యువకుడు మిర్యాలగూడ అపోలో మార్కెటింగ్ ఇంచార్జ్ సజ్జల రాజిరెడ్డి తన 37వ జన్మదిన వేడుకలను గురు సాయి వెల్ఫేర్ అసోసియేషన్ అవంతిపురం వృద్ధాశ్రమంలో

జరుపుకున్నారు.మానవసేవే మాధవ సేవ అంటూ వృద్ధాశ్రమంలోని వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి పండ్లు,మిఠాయిలు అందించారు.రాజిరెడ్డి వృద్ధాశ్రమంలో తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉంది అన్నారు.వృద్ధులు తన తల్లితండ్రుల లాంటివారు. దేవుని ఆశీస్సులు పెద్దల ఆశీస్సులు తనపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఇలాంటి పుట్టిన రోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయుష్ తో జీవించాలని వృద్ధులు రాజిరెడ్డిను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తరుణ్ రెడ్డి, బిక్షపతి,నరేష్,నరసింహ,జాని,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ నగర్ 7వ వార్డులో పండగ సోమలింగమ్మ గారి పార్థివదేహానికి వీడ్కోలు



మిర్యాలగూడ సెప్టెంబర్ 28 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణం ఉమ్మడి బాపూజీ నగర్ 7వ వార్డులో పండగ సోమలింగమ్మ విధివశాత్తు పరమపదించడంతో, వారి పార్థివదేహాన్ని సందర్శించిన మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి పూలమాలలు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో 21వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాతూరు ప్రసాద్, పాతూరి శరత్, తమ్మడ బోయిన వినయ్ కుమార్, గాడిపర్తి ఏడుకొండలు, 7వ వార్డ్ అధ్యక్షుడు పండగ శ్రీను, కొమ్మన సుబ్బారావు, పండగ సూరి, కొత్త శ్రీనివాస్ మరియు (%దీ ా =%) బ్రదర్స్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం ద్వారా, పండగ సోమలింగమ్మ గారి అంకితభావానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ కమిటీలు



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోతు శ్రీనివాస్ నాయక్

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 2 8 , ( ని జ ం చెపుతాం):రాచకొండ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ అభివృద్ధి కమిటీల ఎంపిక, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే మునుగోడ ఆదేశానుసారం సంస్థాన్ నారాయణపురం మండలంలో రాచకొండ ఉమ్మడి గ్రామపంచాయతీ వెంకం బావి తండా, గ్రామాలలో బూతు స్థాయిలో గ్రామ అభివృద్ధి కమిటీలను వేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరెంటు శ్రీనివాస్ నాయక్, మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ సంక్షేమ సామాజిక పథకాలు ప్రజలకు గ్రామాల వారుగా చేరవేసే విధముగా గ్రామ అభివృద్ధి కమిటీలు వేయడం జరుగుతుందని చెప్పారు. డిసిసి ఉపాధ్యక్షులు మందుల బాలకృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి కరెంటోతు బిక్షపతి నాయక్,డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్, సీనియర్ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి,కట్రోత్ సాగర్ నాయక్, కాట్రోత్ శ్రీను,పానుగోతూ బాలు నాయక్,కరెంటోతు రమేష్ నాయక్,కాట్రోత్ సేవా నాయక్,రఘు నాయక్,రవీందర్ నాయక్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 117వ జయంతి సభ: యాద్గర్ పల్లిలో ఘన నివాళులు

మిర్యాలగూడ సెప్టెంబర్ 28 (నిజం న్యూస్)

అఖిలభారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ఏఐఎఫ్‌డీవై), అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డిఎస్) నల్లగొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ మండలం యాద్గర్ పల్లిలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి జ్ఞాపకార్థం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీవై జిల్లా అధ్యక్షులు వస్కుల కిరణ్, ఏఐఎఫ్‌డిఎస్ అధ్యక్ష కార్యదర్శి పోతుగంటి కాశి, వస్కుల భరత్ మాట్లాడుతూ, దేశం కోసం 23 ఏళ్ల వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన షహీద్ భగత్ సింగ్ యొక్క అపూర్వ పోరాట స్ఫూర్తిని కొనియాడారు.

జైలు నుండి సైతం తన అభిప్రాయాలను, సందేశాలను ఉత్తరాల రూపంలో ప్రజలకు పంపిన భగత్ సింగ్ క్షుణ్ణంగా అధ్యయనం చేసేవారని, రాజకీయంగా, తాత్వికంగా మారి, గతి తర్కిక భౌతిక వాదిగా రూపాంతరం చెందారని తెలిపారు.భగత్ సింగ్ చివరి దశలో తన నాస్తిక భావనను వివరించే "నేనెందుకు నాస్తికుడు" పుస్తకాన్ని రాసినట్టుగా, సమాజ పరిణామం గురించి శాస్త్రంగా చెప్పినట్టు వస్కుల కిరణ్ తెలిపారు. ఈ సభలో ఏఐఎఫ్‌డీవై, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా నాయకులు అనుక్ మహేష్, ప్రశాంత్, హరీష్, మురళి, వినయ్, ప్రేమ్ కుమార్, సందీప్, ఇమ్మానియల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జడ సోమలింగం యాదవ్ దశదినకర్మ కార్యక్రమం: యాదవ్ సంఘం ప్రముఖుల నివాళులు



మిర్యాలగూడ సెప్టెంబర్ 28(నిజం న్యూస్).

మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో వేములపల్లికి చెందిన జడ సోమలింగం యాదవ్ గారి దశదినకర్మ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ డివిజన్ యాదవ్ సంఘం ప్రధాన కార్యదర్శి చేగొండి మురళి యాదవ్, గౌరవ అధ్యక్షుడు చింతల చెరువు లింగయ్య యాదవ్ హాజరయ్యారు.అదే విధంగా, గౌరవ సలహాదారులు కేపి రాజు, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, సీనియర్ యాదవ్ నాయకుడు బోర మారయ్య, బీసీ జేఏసీ కో కన్వీనర్ దాశరాజు జయరాజు, బీసీ నాయకులు నరసింహారావు తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు జడ సోమలింగం యాదవ్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికీ మద్దతు అందజేశారు. ఈ సందర్భంగా వారు సోమలింగం యాదవ్ వ్యక్తిత్వాన్ని, సేవలను ప్రశంసిస్తూ సంతాపం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సమీకృతంగా పాల్గొన్న నాయకులు యాదవ్ సంఘం యొక్క ఐక్యతకు మారుపేరుగా నిలుస్తున్నారని, వారి సేవలతో కమ్యూనిటీకి మరింత బలాన్ని చేకూరుస్తున్నారని అన్నారు.

## పీఆర్టీయూ మండల నూతన కమిటీ ఎన్నిక: అధ్యక్షులు గా గడ్డ మీది పాండు రంగం గౌడ్

యాదగిరిగుట్ట, సెప్టెంబర్28(నిజం చెపుతాం)





పీఆర్టియూ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీని శనివారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ప్రకటించారు.అధ్యక్షులుగా గడ్డ మీది పాండు రంగం గౌడ్, ప్రధాన కార్యదర్శి గా మంగు భాస్కర్, అసోసియేట్ అధ్యక్షులు గా కోమటి సతీష్,మహిళ ఉపాధ్యక్షురాలు గా దూలిపాల శోభ రాణి, కార్యదర్శిగా గోవింద రావు, మహిళ కార్యదర్శి గా నాగలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టీ యు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు జాలిగామ రామ్మోహన్ రావు, కార్యదర్శి దర్మరపు వెంకటయ్య మరియు రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గడ్డ మీది పాండు రంగం గౌడ్ మాట్లాడుతూ జి వో నంబర్ 25 వల్ల ప్రాథమిక పాఠశాల మనుగడకు నష్టం వాటిల్లుతుందని, జీవో ను సవరించి మార్పు చేయాలని డిమాండ్ చేశారు.

## మదర్ డైరీ చైర్మన్,డైరెక్టర్లకు సన్మానం



రాజపేట,సెప్టెంబర్ 28( నిజంచెపుతాం)

మదర్ డైరీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి, డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి పదవి విరమణ కార్యక్రమం హైదరాబాదులోని హయత్ నగర్ లో శనివారం నిర్వహించారు. బీఆర్ఎస్ రాజపేట మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్ పిట్టల వెంకటేష్ వరిమడ్ల బాలకృష్ణ తండ వెంకటేష్ గొర్రెంకల సాయి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను వెంఠనే అమలు చేయాలని డిమాండ్



ఆలేరు మార్కెట్ మాజీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి

మోటకొండూర్: సెప్టెంబరు 28(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శనివారం రోజు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి మాట్లాడుతూ...ఈ ప్రభుత్వం రైతులకు వెంటనే రైతు బంధు రైతుల ఖాతాలో జమా చెయ్యాలి. అలాగే రెండు లక్షల రైతు రుణమాఫీ చెయ్యాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం సష్టమైన హామీలు ఇచ్చి వెంటనే అమలు చేయ్యలన్నారు. ఈ ప్రభుత్వం ఉచిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తూన్నారు. ఇచ్చిన హామీ వెంఠనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి జీవలికపల్లి వెంకటేష్,సోషల్ కన్వీనర్ గంధమల్ల,మధు, మోట కొండూరు మండల యూత్ ప్రధాన కార్యదర్శి దడిగే మధు, మండల నాయకులు సీస ఇస్తారి, మహేంద్ర యువసేన మండల అధ్యక్షుడు పల్లపు మధు, హరీష్ రావు యువసేన అధ్యక్షులు కర్రె ప్రవీణ్, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గౌరెల్లి,భద్రాచలం రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి




సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో శ్రీనివాస్ సెప్టెంబరు 28(నిజం చెపుతాం)

గౌరెల్లి నుండి భద్రాచలం వరకు పోచంపల్లి మండలంలోని వివిధ గ్రామాల మీదుగా పోతున్న నాలుగు లైన్ల రోడ్డులో అనేకమంది రైతులు భూములు కోల్పోతున్నారని భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుతము బహిరంగ మార్కెట్లో ఉన్న రేటును రైతులకు చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామంలో సిపిఎం 10 గ్రామ శాఖ మహాసభ గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన సిపిఎం గ్రామ కార్యాలయంలో జరగగా ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ...దేశానికి అన్నం పెడుతున్న రైతాంగం ప్రజల అవసరాల కోసం ప్రాజెక్టులు కట్టిన, కాలువలు తీసిన, రోడ్లు వేసిన తమ కుటుంబాలు మొత్తము భూమి మీద ఆధారపడి జీవిస్తున్న తమ భూములను ప్రభుత్వానికి ఇస్తున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. కానీ పాలకులు ఇదే అదునుగా భావించి రైతాంగం నుంచి సేకరిస్తున్న భూములకు మాత్రం సరైన నష్టపరిహారము ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. బహిరంగ మార్కెట్లో ప్రస్తుతము పోచంపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఒక ఎకరానికి 2 కోట్ల రూపాయలకు పైగా భూమి ధర పలుకుతుంటే ప్రభుత్వం మాత్రము ప్రభుత్వ రేటు ప్రకారం 7.5 లక్షలు ఉందని అందుకు రెండింతలు కలిపి ఎకరానికి 22 లక్షల 50 వేల రూపాయల రేటు ఇస్తానని చెప్పడం ఎట్లా కరెక్ట్ అని నర్సింహ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భూములు అడుగుతున్న ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు తమ భూములను ఇంత తక్కువ రేటుకు ఇవ్వగలరా అని ప్రశ్నించారు. ప్రభుత్వము ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల జీవితాలతో ఆటలాడకుంటా ప్రజల అవసరాల కోసం రైతుల దగ్గర తీసుకుంటున్న భూములకు ఎకరానికి రెండున్నర కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో ఈ ప్రాంత రైతాంగాన్ని సమీకరించి రోడ్డు కోసం భూమి సేకరణ చేయకుండా అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంకా ఈ మహాసభలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు,అందెల జ్యోతి పాల్గొని మాట్లాడగా గ్రామ శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, సభ్యులు పైళ్ల గంగారెడ్డి, పైళ్ల మల్లారెడ్డి,అందెల యాదయ్య,అందల అశోక్,పైళ్ల లావణ్య, బాత్క బిక్షపతి,కాగు నర్సింహ,కంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా పత్తి బిక్షపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు, దసరా ఉత్సవాల కోసం డీఎస్పీ రాజశేఖర్ రాజు, బత్తుల లక్ష్మారెడ్డికి ఆహ్వానం





మిర్యాలగూడ సెప్టెంబర్ 28(నిజం న్యూస్ ).

విశ్వహిందూ పరిషత్ మరియు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు మరియు దసరా ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ఆహ్వానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు యడవెళ్ళి శ్రీనివాస్ రెడ్డి గారు, ఉపాధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రేపాల పురుషోత్తం రెడ్డి ఇతర ముఖ్యులతో కలిసి గౌరవ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గారిని మరియు డీఎస్పీ రాజశేఖర్ రాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ, "హిందూ సాంస్కృతిక ఉత్సవాలు మన సంప్రదాయాలకు ప్రతీక. విశ్వహిందూ పరిషత్ వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి," అని అన్నారు.డీఎస్పీ రాజశేఖర్ రాజు గారు మాట్లాడుతూ, "సామాజిక సమైక్యతకు పునాది ఈ ఉత్సవాలు. హిందూ ఉత్సవ సమితి వంటి సంస్థలు ప్రజల మధ్య సాంస్కృతిక విలువలను చాటి చెప్పడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి," అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సమితుల ప్రతినిధులు, యథావిధిగా ప్రజలు పాల్గొని ఉత్సాహపడ్డారు. ఉత్సవాల ప్రారంభానికి ముఖ్య అతిథులు సిద్ధంగా ఉండటంతో హిందూ సమాజంలో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరుస్తోంది.

## నాన్ పర్మినెంట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి. వెంఠనే వారిని పర్మినెంట్ చేయాలి.



– కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో శ్రీనివాస్ సెప్టెంబరు 28(నిజం చెపు తాం)

నాన్ పర్మినెంట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని,వారిని పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నాన్ పర్మినెంట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శనివారం రోజున సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం లు మాట్లాడుతూ... ప్రభుత్వ రంగంలో 25 నుండి 30 సంవత్సరాలు గా పనిచేస్తున్నప్పటికీ నేటికీ ప్రభుత్వ ఉద్యోగుల రెగ్యులర్ చేయలేదని దీనికి గ్రామ పంచాయితీ కార్మికులు నిదర్శనమని తెలియజేశారు.వెంటనే ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో గ్రామ పంచాయితీ, మోడల్ స్కూల్ వంట సిబ్బంది,అవుట్ సోర్సింగ్ ఎయన్ యం లకు 5 నెలల నుండి 11 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ఈ రంగంలో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి,రాష్ట మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు,జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య,మాయ కృష్ణ,తుర్కపల్లి సురేందర్,గడ్డం ఈశ్వర్ మిషన్ భగీరత యూనియన్ జిల్లా అధ్యక్షులు సి. హెచ్ శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు గంధమల్ల మాతయ్య,బందెల భిక్షం,పుప్పాల గణేష్,పోతరాజు జహంగీర్,జిల్లా నాయకులు యాదగిరి,నకిరేకంటి రాము,చెక్క రమేష్, మల్లేష్,తూటి వెంకటేష్,రమ్య,స్వప్న , మంజుల,సరిత తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు శునకాలకు ఉచిత టీకాలు



సహాయ సంచాలకులు డాక్టర్ రవి ప్రసాద్

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 28 నిజం చెపుతాం

పెంపుడు శునకాలకు ఉచితంగా ఆంటీ రేబీస్ టీకాలు ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సహాయ సంచాలకులు డాక్టర్ రవిప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కార్యాలయంలో శునకాలకు ఉచితంగా టీకాలు పంపిణీ చేశారుకార్యక్రమంలో మండల పశువైద్యాడికారి డాక్టర్ నరేష్, పశువైద్య సహాయకుడు మహేందర్,సిబ్బంది బుచ్చిబాబు, గణేష్ మరియు శునకాల పెంపకందరులు వీరయ్య, శ్రీనివాస్,నగేష్, మదు మరియు శోభ పాల్గొన్నారు

## కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పేద ప్రజలకు వరం



తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 28 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం కేంద్రం లో తహసిల్దార్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే మందుల సామేలు 54 మందికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు పేద ప్రజల వరం అని అన్నారు హైడ్రా తన పని తాను చేసుకోబోతుందని ,చట్టం దృష్టిలో అందరూ సమానులేనని అన్నారు. ప్రతిపక్ష నాయకులు గోరంతర కొండంతగా చేయడం తగదని అన్నారు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు రాబోతున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆక్రమించుకున్న చెరువులు కుంటలు ప్రభుత్వ భూములన్నీ?



పట్టణాల నుండి పల్లెలకు విస్తరించనున్న హైడ్రా !!!

పెన్ పహాడ్ సెప్టెంబర్ 27 నిజం చెప్పుతాం:

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన యనమల రేవంత్ రెడ్డి గత ప్రభుత్వాలలో ప్రభుత్వ ఆస్తులు కబ్జాలకు గురి అయ్యి అనేక భౌగోళిక స్థితిగతులను తారుమారు చేసిన తరుణంలో తెలంగాణలో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేయించి హైడ్రాను తీసుకురావడం జరిగినది దీనితో కబ్జాలు పెట్టినవారి గుండెల్లో గుబులు పుట్టడం జరిగినది మొదటిలో హైదరాబాదులో ప్రారంభమైన అక్రమ కట్టడాల కూల్చివేతలు పట్టణాలకు విస్తరించడం జరిగినది త్వరలో పల్లెలకు కూడా విస్తరించి గ్రామీణ ప్రాంతాలలో అనాది కాలము నుండి చెరువులు కబ్జాకు గురికావడం జరిగినది దీనితో నగరాలు, పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలలో కూడా హైడ్రా విస్తరించబోతున్నట్టుగా మేధావి వర్గాలు అభిప్రాయపడుతున్నాయి హైడ్రా విస్తరించి అనేక మార్పుల తీసుకువచ్చి భవిష్యత్తు తరాల వారికి రాబోయే తరాలవారికి ఇబ్బంది కలగకుండా చూడాలని ముందస్తు పక్కా ప్రణాళిక వ్యూహంతో ముందుకు తీసుకొస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలంతా డైనమిక్ లీడర్ గా ఎనుముల రేవంత్ రెడ్డిని కొనియాడుతున్నారు...

## రామస్వామి మృతి బాధాకరం



టిపిసిసి కార్యదర్శి తూముల భుజంగరావు

పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 28 నిజం చెపుతాం:

రామస్వామి మృతి బాధాకరమని టిపిసిసి కార్యదర్శి తూముల భుజంగరావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన చామకూరి రామస్వామి మరణించగా ఆయన మృతదేహానికి శనివారం పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన రామస్వామి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.సంకినేని నివాళులు

బీజేపీ మండల నాయకులు చామకూరి వెంకటేష్ తాత చామకూరి రామస్వామి మృతదేహానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూముల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# షీటీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలుపై అవగాహన




అర్వపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 28 నిజం చెపుతాం:

అర్వపల్లి మండల కేంద్రంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు %ూ×% బాలకృష్ణ , సూర్యాపేట జిల్లా షీ టీం మహిళా %ూ×% నీలిమ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల లో షీ టీమ్స్ , సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో, వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను తీపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు.సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు.సూర్యాపేట షీ టీమ్స్ మహిళ ఎస్ ఐ నీలిమ మాట్లాడుతూ మహిళల రక్షణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని, ఆకతాయిలా ఆటలు సాగవని, మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని తెలియజేశారు అదేవిధంగా ఆత్మ రక్షణ కొరకు మెలుకువలు నేర్చుకోవాలన్నారు ఎవరైనా మీ ఆత్మగౌరవాన్ని భంగపరిచినట్లయితే షీ టీం నెంబర్ 8712686056 కు సమాచార తెలియజేయవచ్చు అన్నారు.టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారు.

అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమం నందు కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ శిరీన్, షీ టీం హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, నాగర్జున మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.





## ఘనంగా అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం

అయ్యప్ప స్వామిఆలయ కమిటీ అధ్యక్షులు సభ్యులఆధ్వర్యంలో.

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇరువంటి వెంకటరమణ శాస్త్రి .

నేరేడుచర్ల 28/( నిజం చెపుతాంన్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నూతన అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈరోజు 41వ రోజు పండగ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు గోమాత పూజ కార్యక్రమం లింగాల అయ్యగారు ఇరువెంటి వెంకటరమణ శాస్త్రి నారాయణ శర్మ గారు పూజకార్యక్రమాలు నిర్వహించారు.

అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నవారు . ప్రముఖులు నెరేడుచెర్ల ఎస్ఐ రవీందర్ నాయక్ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి, నూతన అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీఅధ్యక్షులు కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులు అయ్యప్ప స్వామి గురు స్వామి చిన్న పల్లి శ్రీనివాస్ దంపతులు , యారవ సురేష్ కళ్యాణి దంపతులు,

ఆలయ కమిటీ సభ్యులుకొణతం చిన్న వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్, , మన్యం దుర్గారావు, దేవులపల్లి శంకరాచారి మంగళగిరి కిషోర్ దొంతి రెడ్డివెంకటరమణారెడ్డి బ్రదర్స్ కొణతం ఆదిరెడ్డి ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి ఐల శ్రీను, చిట్యాల శీను చింతకుంట్ల పూర్ణ చంద్ర రెడ్డి , యామిని వీరయ్య ,బోరింగ్ లక్ష్మారెడ్డి, , రామరాజు, సతీష్,

మున్సిపాలిటీ కౌన్సిలర్ రణపంగా నాగయ్య వేమూరి నాగమణి నారాయణ లలితా భరత్,

సూరసాని వెంకట్ రెడ్డి రామ్ రెడ్డి రామలింగ ,రాంబాబు , చారి ,వెంకటేష్, కోదాటి నాగయ్య, కనకా రెడ్డి అయ్యప్ప స్వామి భక్తులు పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## సీపీఐ(ఎం) అనాజిపురం, దోసపహాడ్ శాఖల ఎన్నిక





పెన్ పహాడ్ సెప్టెంబర్ 28 నిజం చెపుతాం:

మండలంలోని అనాజీపురం, దోసపహాడ్ గ్రామాల్లో శనివారం నిర్వహించిన సీపీఐ(ఎం) మహాసభలలో వెంపటి లక్ష్మయ్య, లక్కపాక ముత్తయ్య, కొండేటి రాములు అధ్యక్షతన జరుగగా, మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ కార్య వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భోగరాజ్ శ్రీకాంత్, ఎంపటి లక్ష్మయ్యలు అనాజీపురం, దోసపహాడ్ గ్రామాల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో నూతన కార్యదర్శులుగా ఎన్నికైన భోగరాజ్ శ్రీకాంత్, ఎంపటి లక్ష్మయ్యలకు జిల్లా, మండల కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## జాన్ పాడ్ రోడ్డు వెడల్పు కార్యక్రమంలో అధికారుల తీరు మారలే.

- **తప్పుడు కొలతలతో విద్యుత్ స్తంభాలు డ్రైనేజీలు కడుతున్నారు.**
- **రోడ్డు విస్తీర్ణ పనులు రెండు సంవత్సరాల నుంచి చేస్తున్న ఇంతవరకు పూర్తి కాలేదు.**
- **రోడ్డు విస్తీర్ణ అధికారులు ఇంతవరకు పనులు పరిశీలించలేదు.**





నేరేడుచర్ల 28( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని జాన్పాడు రోడ్ లో వెడల్పు కార్యక్రమం పూర్తి కాకుండా విద్యుత్ వారు లైన్లు ఎలా మారుస్తారు ఇంకా రోడ్డుకు రెండు వైపులా డ్రైనేజీ పోయలేదు జాన్పాడ్ రోడ్డు మెయిన్ రోడ్ లో అండర్ గ్రౌండ్ కాంప్లెక్స్ ముందల రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టలేదు డ్రైన్ పొయ్యలేదు మున్సిపాలిటీ అధికారుల స్పందన లేదు కాంట్రాక్టర్ పత్తా లేడు ఏ. ఈ డి . ఈ పనులపరిశీలనకే రాలేదు మరి విద్యుత్ అధికారులు ఎలా స్తంభాలు మారుస్తారు డ్రైనేజ్ వచ్చే లైన్ లోనే కరెంటు స్తంభం వేశారు రోడ్డు సెంటర్ నుంచి కరెంట్ పోల్ వరకు కొలిస్తే 31 ఫీట్లు మాత్రమే ఉన్నది ఇంటర్ నుంచి 33 ఫీట్లు ఉండాల్సిన అధికారులు తప్పుడు కొలతలతో కరెంటు స్తంభం వేశారు దీని రోడ్డు విస్తీర్ల అధికారులు దీనిపై వెంటనే చర్యలు చేపట్టి రోడ్డుని వెడల్పు క చేసి సరైన కొలతలతో డ్రైనేజ్ కట్టించి విద్యుత్ స్తంభాలు కూడా సరైన కొలతలతో వేపియాలని గతంలో కూడా జాన్పాడు రోడ్ లో కొంతమేర 31 ఫీట్ లోనే మున్సిపాలిటీ రోడ్డు విస్తీర్ణ అధికారులు డ్రైనేజీలు కట్టారు వర్షపు నీరు వస్తే రోడ్డు నిండా నీళ్లు ఉంటున్నాయి డ్రైనేజీలకు మెయిన్ వాల్స్ కూడా పెట్టకుండా కాంట్రాక్టర్ డ్రైనేజ్ పోశారు ఆ రోడ్ల విద్యుత్ అధికారులు కరెంటు స్తంభాలు డ్రైనేజ్ అవతల ఉండాల్సి ఉండగా డ్రైనేజ్ ముందు భాగంలో రోడ్డులో కరెంటు స్తంభాలు వేశారు 31 ఫీట్లు అధికారులు ఇష్టం వచ్చిన రీతిగా పనులు చేసుకుంటూ పోతున్నారు పై అధికారులకు వెంటనే డ్రైనేజ్ పనులు చేపట్టి స్తంభాల కొలతల ప్రకారం బాధించి పనులు వేగవంతంగా చేపట్టాలని అధికారులు ఎప్పుడూ పండగలప్పుడు మాత్రమే పనులు చేపట్టడం వల్ల బట్టల వ్యాపారస్తులు ఇతర వ్యాపారస్తులు వ్యాపారాలను దెబ్బతింటున్నాయని వ్యాపారస్తులు తెలిపారు. రోడ్డు అధికారులు మున్సిపాలిటీ పాలకవర్గం స్పందించి వెంటనే రోడ్డు వైపు ఎడమవైపు 33 ఫీట్లు తీపించి స్తంభాలు డ్రైనేజీలు కట్టాలని జాన్ పహాడ్ రోడ్డు వ్యాపారస్తులు కోరుతున్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## హైడ్రా ప్రజలకు అండగా ఉంటా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి



సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 28 నిజం చెపుతాం

నిజం న్యూస్ రిపోర్టర్ చెరుకుపల్లి నాగేశ్వరరావు

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు హైడ్రా బాధితులందరికి అండగా ఉంటానని మాజీ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బాధిత 42, 43 వార్డులలో పర్యటించి వారు మాట్లాడారు.ఎంతో కష్టపడి ఇల్లులు కట్టుకున్న పేదవాళ్ల ఇల్లులు కూలగొట్టడం రేవంత్ రెడ్డికి కరెక్టు కాదని అభిప్రాయపడ్డారు. పేదవాళ్లు రూపాయి రూపాయి వెనకేసుకుని గుడిసెలలో ఉంటూ ఈరోజు వాళు సొంత నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు.పేదవాళ్లు ఇల్లు కూలగొడుతుంటే చూస్తూ ఊరుకోమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పల్స మహాలక్ష్మి మాల్సుర్ గౌడ్,జీడి బిక్షం గండూరి ప్రకాష్, సంజీవ్ నాయక్, అంగిరేకుల నాగార్జున, గాలి సాయి, భాష, జహీర్, గుర్రం సత్యనారాయణ రెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి, మద్ది శ్రీనివాస్ యాదవ్ జీవన్ రెడ్డి, అనిల్ రెడ్డి, బొమ్మగాని శ్రీనివాస్, మద్ది ఉపేందర్ రెడ్డి దాచాపల్లి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ రేబిస్ దినోత్సవం



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 28: లూయిస్ పాశ్చర్ తన స్నేహితుల సహకారంతో మొదటి సమర్థవంతమైన రేబిస్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశాడు. రేబిస్ దినోత్సవాన్ని సెప్టెంబరు 28న 2007లో తొలిసారిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిన కారణంగా ప్రపంచ రేబిస్ దినోత్సవం ఈ రోజు జరుపుకోవడం జరుగుతుంది. ఈ వ్యాధి నివారణకు ఇదే రోజున రాబిస్ వ్యాధికి నివారణ చర్యలు ప్రారంభించాయి. అప్పటి నుంచి ఏటా ఈ వ్యాధికి గురికాకుండా అందరికీ అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నాయి. మనుషులు, జంతువులపై దీని ప్రభావం గురించి అవగాహన పెంచడం, వ్యాధి నివారణ చర్యలు చేపట్టడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం.

## అనపర్తి మండలం అనపర్తి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజ



కార్యక్రమం గావించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు...!

చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు, వైయస్ఆర్ సీపీ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఉదయం 09:00 గంటలకు అనపర్తి పాత ఊరులో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జరిగిన పూజల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టిటిడి ఔన్నత్యాన్ని,కేవలం రాజకీయ దుర్బుద్ధితో కావాలని జంతువుల కొవ్వు కల్తీ జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు ప్రాయశ్చిత్తంగా చంద్రబాబు నాయుడు పాపాన్ని ప్రక్షాళన చేయాలని ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి వారి సతీమణి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) గారు అనపర్తి టౌన్ అధ్యక్షులు మురళి సర్పంచ్ వారా కుమారి నల్లమిల్లి అచ్యుత రామారెడ్డి నల్లమిల్లి వెంకటరెడ్డి (నేషనల్) వైస్ ఎంపీపీ కర్రి దాసు వార్డు మెంబర్లు 1. విజయా రెడ్డి సుమన్ కృష్ణ ఎంపీటీసీలు 1. కొండేటి భీమేష్ ఏడుకొండలు బండారు శ్రీను మరియు పార్టీ నాయకులు గుంటూరు శ్రీను బుల్లియ్య పోతారెడ్డి వెంకట్రావు పెనుగొండ శ్రీను శంకర్ బాబు చిన్న పులి పెద్దపులి లక్ష్మీ రెడ్డి గంగిరెడ్డి చింత శ్రీను చింత రామారావు చిట్టూరి పుండరీ వాసు బుల్లియ్య కానూరి కృష్ణ సత్తి శ్రీనివాస్ రెడ్డి తిరగటి శివ రవి కౌశిక్ రాజు గురు స్వామి గారు తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఈ జలం సురక్షితమా ?



ఏలూరు సెప్టెంబర్ 29 ( నిజం పత్రిక ప్రతినిధి) : మనం తాగుతున్న నీరు సురక్షితమా.. అని ప్రశ్నించుకుంటే సందేహం కలగక మానదు. పల్లెల్లో ఉన్న తాగునీటి ట్యాంకులను పక్షం రోజులకోసారి శుభ్రపరచి, క్లోరినేషన్ చేసిన తేదీలతో పాటు తదుపరి శుభ్రపరచాల్సిన తేదీలను స్పష్టంగా కనిపించేలా రాయాలి. భీమడోలు మండలం గుండుగొలను, పెదపాడు మండలంలో నీటి ట్యాంకులను, ఫిల్టర్ బెడ్లను, మంచినీటి చెరువులను పరిశీలిస్తే ఇలా కనిపించాయి. కొల్లేరు లంక గ్రామాల్లో పరిశీలిస్తే పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. గుండుగలను తాగునీటి చెరువులో నీటిని ఫిల్టర్ చేయకుండా ట్యాంక్ లోకి ఎక్కిస్తున్నారు. ఈ నీటిని స్థానికులు తాగడానికి వినియోగించడం లేదు. ఇతర అవసరాలకు వినియోగిస్తున్నామని, శుద్ధి చేసిన తాగునీటిని క్యాన్లతో కొని తెచ్చుకుంటున్నామని గ్రామస్తులు చెబుతున్నారు. ఇటీవల వర్షాలు, వరదలకు నీరు కలుషితం అవుతుందని, రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## సర్పంచ్ రెడ్డి నాగవేణి కుమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీమంతం కార్యక్రమం



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)సెప్టెంబర్ 28..నిజం న్యూస్..

బిక్కవోలు మండలం ఆరికరేవులలో గర్భిణీ స్త్రీలకు సర్పంచ్ రెడ్డి నాగవేణి కుమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీమంతం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుని వైద్యుల సలహాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సీమంతం కార్యక్రమానికి టిడిపి నేత రెడ్డి శ్రీనివాసరావు సొంత నిధులు సమకూర్చడం విశేషం. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మహిపాల వినాయకుడు, మహిపాల స్వామి నాయుడు,ఇందల వీరబాబు,నాగడమూడి వీరభద్రరావు, సూపర్ వైజర్ కృష్ణవేణి కుమారి, సీపీడీఓ జెస్సి ప్రకాష్, అంగన్వాడి స్టాప్ పాల్గొన్నారు

## గుండుగొలను శాఖ గ్రంథాలయంలో అపరిశుభ్ర వాతావరణం



ఏలూరు సెప్టెంబర్ 29( నిజం పత్రిక ప్రతినిధి: ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ శాఖ గ్రంథాలయం అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉంది. ఈ గ్రంథాలయానికి వచ్చే గ్రంథ పాఠకులు గ్రంథాలయంలోకి ప్రవేశించాలంటే ఇబ్బందులు పడుతున్నారు. గ్రంథాలయం మి ఆవరణ బురద, పిచ్చి మొక్కలతో నిండిపోయింది. నిత్యం గ్రామంలోని విద్యార్థులు, ప్రజలు, గ్రంథాలయంలోని పత్రికలు, ఇతర పుస్తకాలు చదువుకోవడానికి వస్తుంటారు, గ్రంథాలయం లోకి ప్రవేశించాలంటే బురదలో నడిచి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని పాఠకులు వాపోతున్నారు. నిర్వాహకులు గ్రంథాలయం పరిసరాలను శు భ్రం చేయించాలని కోరుతున్నారు.

## పదేళ్ల చిన్నారిపై వీఆర్ఏ అగాయిత్యం... పొక్సో కేసు నమోదు



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 28 :

జిల్లా పుట్లూరు మండలం శనగలగూడూరులో నిన్న పదేళ్ల చిన్నారిపై 70 ఏళ్ల వృద్ధుడు తిరుప అఘాయిత్యానికి పాల్పడిన విషయం తెలిసిందే. అతను ఆ గ్రామ వీఆర్ఏ గా పనిచేస్తున్నారు.చిన్నారి తండ్రి ఫిర్యాదు మేరకు తిరుపాలపై పొక్సో కేసు నమోదు చేసినట్లు పుట్లూరు ఎస్సైహేమాద్రి తెలిపారు.

## హిందూపురం మార్కెట్లో రూ 18,500 పలికిన ఎండుమిర్చి



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 28 :

హిందూపురం వ్యవసాయ మార్కెట్లో మొదటి రకం ఎండుమిర్చి క్వింటాలు రూ 18,500, రెండో రకం రూ 8000, మూడో రకం మిర్చి రూ ధర పలికినట్లు మార్కెట్ కార్యదర్శి చంద్రమౌళి తెలిపారు. 167 క్వింటాళ్ల ఎండుమిర్చిని మార్కెట్కు తీసుకొచ్చినట్లు వెల్లడించారు. బాగా ఎండిన నాణ్యమైన మిర్చీని మార్కెట్కు తీసుకురావాలని, అప్పుడే గిట్టుబాటు ధర లభిస్తుందని మార్కెట్ అధికారి రైతులకు సూచించారు.

నిజం న్యూస్ అనపర్తి తూర్పుగోదావరి జిల్లా 28-09-2024



అనపర్తి మండలం పేరా రామచంద్రపురం గ్రామంలో శనివారం తేదీ 28 09 2024 వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఉదయం ఎనిమిది గంటలకు పేరా రామచంద్రపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో టిడిపి టీటీడీ దేవస్థానంపై చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు జరిగే పూజల్లో పాల్గొన్నారు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోణాల వెంకట సాయి రామారెడ్డి తమలంపూడి సత్యనారాయణ రెడ్డి సిహెచ్ బస్వి రెడ్డి జగన్ పులపకూరి గంగరాజు పడాల దొర రెడ్డి సిహెచ్ సత్యనారాయణ రెడ్డి నల్లమిల్లి చిన్న వెంకటరెడ్డి తాడి సీతారామరెడ్డి కర్రి సూరారెడ్డి నల్లమిల్లి మణికంఠ రెడ్డి నల్లమిల్లి వెంకట్ రెడ్డి నల్లమిల్లి సాయి రామారెడ్డి నల్లమిల్లి తాతారెడ్డి కొవ్వూరి అయ్యప్ప రెడ్డి సుబ్రహ్మణ్యం తదితరులు వెంకటేశ్వర స్వామికి పాలాభిషేకం మరియు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనపర్తి మండలం పొలమూరు గ్రామంలోశ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో తిరుపతి లడ్డుపై చంద్రబాబు అసత్య ప్రచారాలు చేసి స్వామివారికి అపచారం కలిగించారు. కాబట్టి అవన్నీ తొలగిపోవాలని ప్రత్యేక పూజలు చేసిన గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు.

## అంగన్ వాడి కేంద్రంలో పిల్లలు ముగ్గురు..సిబ్బంది ముగ్గురు!



ఏలూరు సెప్టెంబర్ 28( నిజం పత్రిక ప్రతినిధి) : అనగనగా ఓ ఊరు. ఆ ఊర్లో ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రం . ఆ ఊర్లోనే 9 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. ఇకనే ఊరంతా ఎంచక్కా చదువుకోవచ్చు అనుకుంటే పొరపాటే. ఎందుకంటే ముగ్గురు పిల్లల కోసం అంగన్వాడి కేంద్రం నడుస్తోంది. వీరి కోసం ముగ్గురు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వీరి జీతాలు, కేంద్రం నిర్వహణ కోసం నెలకు రూ. 25 వేల వరకు ఆ శాఖ ఖర్చు చేస్తోంది. ఒకసారి ఊహించుకుంటే అమ్మో. .! అనిపిస్తుంది కదూ ఇంతకీ విషయం ఏమిటంటే భీమడోలు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ గుండుగొలను-2( కోడ్ నెంబర్ 173) అంగన్ వాడి ఫ్రీ స్కూల్లో ఈ ఏడాది ఆరుగురు చిన్నారులు అడ్మిషన్ పొందారు. ముగ్గురు చిన్నారులు మాత్రమే అంగన్ వాడి కేంద్రానికి వస్తున్నారు అయినా ఆరుగురు హాజరవుతున్నారని హాజరు పట్టిలో నమోదు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కేంద్రం నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఈ ముగ్గురు చిన్నారుల కోసం ఒక టీచర్, ఆయా, అంగన్ వాడి కార్యకర్త పనిచేస్తున్నారు. అందులో పిల్లలు సుభాష్,ఈశ్వర్, జాన్ ఆదిత్య శుక్రవారం అంగన్ వాడి కేంద్రానికి హాజరయ్యారు. గత ఏడాది 13 మంది చిన్నారులు ఉండగా ఈ ఏడాది ఆ సంఖ్య సగానికి పైగా తగ్గిపోయింది. అందులోని ముగ్గురు మాత్రమే చిన్నారులు అంగన్ వాడి కేంద్రానికి హాజరవుతున్నారు. ఈ ముగ్గురు చిన్నారుల కోసం నెలకు రూ. 25 వేల వరకు ఆ శాఖ ఖర్చు చేస్తోంది. గ్రామంలో 9 అంగన్ వాడి కేంద్రాలు ఉన్నప్పటికీ ఈ కేంద్రంలో ప్రవేశాలు తగ్గిపోయాయి. అంగన్ వాడి కేంద్రంలో ఉన్న ముగ్గురు చిన్నారులు నిద్రావస్థలో ఉన్నారు. కేంద్రంలో ఉన్న ఆయాను విచారించగా టీచర్ భీమడోలు లో సమావేశానికి వెళ్లారని, చిన్నారులను మధ్యాహ్నం భోజనం తరువాత రెండు గంటలు పడుకోబెడతామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల విలీనం పేరుతో తీసుకొచ్చిన మార్గదర్శకాల ప్రకారం తక్కువ సంఖ్యలో చిన్నారులు ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని పక్కనే ఉన్న మరో అంగన్ వాడి కేంద్రంలో కలిపేందుకు నిబంధనలు పెట్టినా, మౌఖిక ఆదేశాలతో ఈ కేంద్రాన్ని అలాగే నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రాన్ని ఐసిడిఎస్ ఉన్నతాధికారులు తనిఖీలు కరవైందని తెలుస్తోంది. ఈ విషయమై సిడిపిఓ విజయలక్ష్మిని వివరణ కోరడానికి నిజం పత్రిక ప్రతినిధి చరవాణిలో ప్రయత్నించగా ఆమె అందుబాటులోకి రాలేదు.

## సచివాలయం రహదారి గోతులమయం,రోడ్లపై పిచ్చి మొక్కలు



ఏలూరు సెప్టెంబర్ 29 ( నిజం పత్రిక ప్రతినిధి) : ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం గుండుగొలను గ్రామం డోకల వారి వీధిలో సచివాలయానికి వెళ్లే రహదారి గోతులమయంగా మారింది. సచివాలయానికి వెళ్లే గ్రామస్తులు, పాదచార్యులు, వాహనదారులు ఈ రోడ్లపై నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క గ్రామంలో అంతర్గత సిసి రహదారులపై పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి విషసర్పాలకు ఆవాసంగా మారిందని ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది రోడ్లపై పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆలోచిస్తున్నారు. మండల పరిషత్ అధికారులు చర్యలు తీసుకొని గ్రామంలోని అంతర్గత రహదారులపై పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించే విధంగా, రోడ్లపై గుంతలు పూడ్చే విధంగా చర్యలు చేపట్టాలని డోకల వారి వీధి ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## కొల్లేటికోట పెద్దింట్లమ్మ ఆలయ ఈవో గా శ్రీనివాస్



ఏలూరు సెప్టెంబర్ 29 ( నిజం పత్రిక ప్రతినిధి) : ఏలూరు జిల్లా కైకలూరు మండలం కొల్లేటికోట పెద్దింట్లమ్మ వారి ఆలయ కార్యనిర్వాహణాధికారిగా కూచిపూడి శ్రీనివాస్ శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో హనుమాన్ జంక్షన్ ఆలయ ఈవోగా విధులు నిర్వహించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన కే.వి గోపాలరావు గుడివాడ భీమేశ్వర స్వామి ఆలయ ఈవో గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## గుంతలు కప్పిన యువకులు



పార్వతీపురం సెప్టెంబరు 28(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం పట్టణంలో యువకులు మరియు ఆర్టీవో ఇన్స్పెక్టర్ రమేష్ మరియు సిబ్బంది పర్యవేక్షణలో మార్కెట్ యార్డ్ నుండి ఆర్టిఓ ఆఫీస్ వరకు ఉన్న గుంతలను నిడగల్లు గ్రామానికి చెందిన పవన్ క్రసర్ స్టోన్ సహకారంతో స్వచ్ఛందంగా యువకులు ముందుకు వచ్చి వాహనదారులు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బంది తెలుసుకొని యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పెద్ద పెద్ద గుంతలను కప్పి మానవత్వాన్ని చాటుకున్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గుంతలు ను పూడ్చిన యువకులు కు ఇన్స్పెక్టర్ రమేష్ అభినందించారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల పోటీల్లో జిబిఆర్ విద్యార్థిని విజయం

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 27:ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు ఆదికవి నన్నయ యూనివర్సిటీ సంయుక్తంగా తూర్పుగోదావరి జిల్లా పరిధిలో గల డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వము మరియు ఫోటోగ్రఫీ పోటీలు నన్నయ యూనివర్సిటీ క్యాంపస్ లో ఎన్టీఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జిబిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొనగా బీఎస్సీ కంప్యూటర్స్ ఆనర్స్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పి.పూర్ణ సింధు వ్యాసరచన పోటీలలో తృతీయ స్థానం సాధించిందని జీబీఆర్ విద్యా సంస్థల ప్రతినిధి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక రంగం ఎంతగానో మన రాష్ట్రంలో అభివృద్ధి చెందవలసి ఉందని దీని ద్వారా దేశము యొక్క పేరు ప్రతిష్టలు అంతర్జాతీయంగా పెరుగుతాయని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రశాంతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. శ్రీనివాసరావు రిజిస్ట్రార్ సుధాకర్, కామర్స్ అండ్ మేనేజ్మెంట్ హెచ్ ఓ డి ఉదయ భాస్కర్ మరియు టూరిజం ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. పై పోటీలలో పాల్గొన్న విద్యార్థులను మరియు వ్యాసరచన పోటీలలో తృతీయ స్థానం సాధించిన విద్యార్థినిని కళాశాల కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి కొండబాబు, పాలకవర్గ సభ్యులు జి.రామారెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ పీ అబ్బాయి రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పిఆర్ఎల్ స్వామి డిగ్రీ కళాశాల డైరెక్టర్లు. బి. రత్నారెడ్డి, డి వి ఆర్ ఎ పాపిరెడ్డి, కే హరినాథరెడ్డిలు, జి.జగన్నాథరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ ఆనందరావు ఇతర అధ్యాపక బృందం వారికి అభినందనలు తెలియజేసినారు.

## సోమవరప్పాడు పంచాయితీలో ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం



ఏలూరు సెప్టెంబర్ 28 ( నిజం పత్రిక ప్రతినిధి) :దెందులూరు మండలం, సోమవరప్పాడు గ్రామ పంచాయతీలో సర్పంచ్ సరిగే నాగరాజు అధ్యక్షతన ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం, గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దెందులూరు మండల స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశములో స్వచ్ఛతాహి సేవ, స్వర్ణాంధ్ర ప్రదేశ్ -2047,ఇది మంచి ప్రభుత్వం,మన ఇల్లు -మన గౌరవం కార్యక్రమాలపై చర్చ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దెందులూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చైర్మన్ మాగంటి సురేంద్ర నాథ్ చౌదరి,మాజీ ఎంపీటీసీ అల్లు జ్యోతి,టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు కర్రి రంగారావు, టీడీపీ టిడిపి నాయకులు కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, మండల ప్రజా పరిష త్ ప్రధాన ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హైకోర్ట్ పోర్ట్ఫోలియా న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్





పార్వతీపురం,సెప్టెంబర్ 28(నిజం చెపుతాం ప్రతినిధి) : హైకోర్ట్ పోర్ట్ఫోలియా న్యాయమూర్తులు టి.రాజశేఖర్ రావు, ఎస్.సుబ్బారెడ్డి పార్వతీపురం విచ్చేసిన సందర్భంగా వారిని పార్వతీపురం కోర్ట్ లో పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసారు.అనంతరం న్యాయమూర్తులుతో సమావేశమై పెండింగ్ కేసుల గురించి చర్చించి తగ్గించడానికి న్యాయశాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేయాలని న్యాయమూర్తులు జిల్లా ఎస్పీ కి సూచించారు.

## పెదవలస గ్రామ పంచాయితీలో “మన ఇల్లు - మన గౌరవం, గ్రామసభ

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 28)అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలం, పెదవలస గ్రామ పంచాయతీలో ఈరోజు అనగా తేదీ : 28-09-2024 న, మన ఇల్లు - మన గౌరవం గ్రామ సభ సమావేశాన్ని స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ , అధ్యక్షతన ఈ గ్రామసభ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ కృష్ణవంశీ గారు, మాట్లాడుతూ ముందుగా నా 12 వార్డుల ప్రజానీకానికి నా యొక్క ప్రణామములు తెలియజేస్తూ అర్హులైన ప్రజలను ఉద్దేశించి హౌసింగ్ లబ్ధిదారులకు ఇల్లు కట్టుకునేందుకు అవగాహన కల్పిస్తూ సూచించడం జరిగింది. సహకారంలో బిల్లులు కూడా లబ్ధిదారులకు డబ్బులు వచ్చేలా, బిల్లులు పెడతామని హౌసింగ్ బోర్డు వారి చేత చెప్పించడం జరిగింది. ఈ మన ఇల్లు - మన గౌరవం గ్రామ సభ కార్యక్రమానికి గాను, స్థానిక వైస్. సర్పంచ్ కుమారి, ఎంపీటీసీ సప్పగడ్డ ఆనంద్, అలాగే 12 వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులు, రెవెన్యూ శాఖ అధికారి, వీఆర్వో గంగాభవాని , మరియు సచివాలయం సిబ్బంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, అనధికారులు, గ్రామ పంచాయతీ పరిధిలో గల గ్రామ పెద్దలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలాల్లో మన ఇల్లు మన గౌరవం




పార్వతీపురం, సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం ప్రతినిధి) : మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాన్ని మండలాల్లో అన్ని సచివాలయాల పరిధిలో శనివారం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. గృహ నిర్మాణ లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణం త్వరగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం రూ .1.80 లక్షల యూనిట్ ఖరీదు తో గృహాన్ని మంజూరు చేసిందని, స్వయం సహాయ సంఘాల సభ్యులకు 30 వేల రూపాయలు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని ప్రత్యేక అధికారులు పేర్కొన్నారు. గృహ నిర్మాణ పథకం వచ్చే మార్చి నాటికి ముగుస్తుందని, కావున త్వరగా ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. పథకాన్ని సద్వినియోగం చేసుకుంటూ డిసెంబర్ నాటికి పూర్తి చేయుటకు శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించి గృహ నిర్మాణానికి తోడ్పడుతుందని మండల ప్రత్యేక అధికారులు చెప్పారు. గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో తరచూ మాట్లాడుతూ సాంకేతికపరమైన సలహాలను అందిపుచ్చుకుంటూ నిర్మాణాలను త్వరగా చేపట్టాలని వివరించారు. జిల్లా రెవెన్యూ అధికారి మరియు గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి జి కేశవ నాయుడు సాలూరు మండలంలో పర్యటించగా వివిధ జిల్లాల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడారు. గృహ నిర్మాణ దశలు త్వరగా ప్రగతి సాధించుటకు చర్యలు చేపట్టాలని వారు సూచించారు.

## విప్లవ కెరటం భగత్ సింగ్ జయంతి వేడుకలలో ఘన నివాళులు అర్పించిన నేతలు



- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య
- పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 28:విప్లవ కెరటం షాహిద్ భగత్ సింగ్ 117వ, జయంతి వేడుకలు కోహెడ మండల కేంద్రంలో ప్రముఖ సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రయివేట్ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ వీరుడు విద్యార్థి ఉద్యమ రథసారథి షాహిద్ భగత్ సింగ్ అని కొనియాడారు. నేటి యువతరం భగత్ సింగ్ అడుగుజాడలలో నడవాలని విద్యార్థి లోకానికి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తుందని, సాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదగాలని, దేశ భక్తి భావాల్ని అలవార్చుకోవాలని ధర్మయ్య పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బందెలు బాలకిషన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోహెడ గ్రామ అధ్యక్షులు వేముల శ్రీనివాస్, కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం సిసిపల్లి అధ్యక్షులు విలాసాగరం ఆంజనేయులు, మెకానిక్ లక్ష్మణ్, భూమయ్య, సంపత్, శంకర్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ,ఒకే ఎన్నిక భారతదేశానికి చెల్లదు

....జమిలీ ఎన్నికలు నియంత్రత్వానికి దారితీస్తుంది

....భగత్ సింగ్ ఆశయాలకు నేటి యువతర%శీ% పాటుపడాలి

.....సిపిఐ శత వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

.....సిపిఐ శాఖ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 28:కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న ఒకే దేశం ఒకే ఎన్నిక జమిలి ఎన్నిక విధానం భారతదేశంలో ఆచరణ సాధ్యం కాదని దీనివల్ల అధ్యక్ష నియంతృత్వ పరిపాలనకు దారితీస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక ఊర్వసి సెంటర్ వద్ద సిపిఐ కూరగాయల సెక్షన్ శాఖ సమావేశం జి సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో భారత విప్లవ వీరుడు స్వాతంత్ర ఉద్యమ నేత యువ కెరటం సర్దార్ భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ , లేని ని విగ్రహాలకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, జట్టు సంఘం అధ్యక్షులు కోండ్రపు రాంబాబు సిపిఐ నగర కార్యదర్శి, వి. కొండలరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన శాఖ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అక్కినేని వనజ మాట్లాడుతూ భారతదేశం భిన్న మతాలు, భిన్న కులాలు, భిన్న సంస్కృతులు బహుళ రాజకీయ ప్రాంతీయ పార్టీలు తో కూడిన వైవిధ్య భరితమైన భారతదేశం అని దీంట్లో ఒకే దేశం ఒకే ఎన్నిక ఆచరణ సాధ్యం కాదని ఆమె అన్నారు. ఒకోకా రాష్ట్రంలో ఒక విధానాలు ఉంటాయని ఒక్కొక్కసారి ఆయా ప్రాంతీయ రాజకీయ పార్టీలు మద్దతు ఉపసమరిస్తే మరల ఐదు ఏళ్ల వరకు ఎన్నికలు ఉండవని ఇది మోడీ అధ్యక్ష నియంతృత్వానికి చేయడానికి మోడీ కుట్రని ఆమె అన్నారు. 2014 అధికారంలో మోడీ వచ్చిన తర్వాత దేశం తిరోగమనవైపు వెళుతుందని మతం, కులం పేరుతో ప్రజల్లో వైషమ్యాలు సృష్టించి ప్రజల సమస్యలను పక్కదారి పట్టించి హిందూ మతోన్మాదం పేరుతో ఓట్లు రాజకీయాలు మోడీ చేస్తున్నారని, ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆమె అన్నారు. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల తర్వాత దేశంలో ఎప్పుడూ లేనంతగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, మంచి నూనె ధరలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల పోటీల్లో జిబిఆర్ విద్యార్థిని విజయం




నిజం న్యూస్ బ్యూరో( కాకినాడ జిల్లా) సెప్టెంబర్ 27: ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు అధిక వి నన్నయ యూనివర్సిటీ సంయుక్తంగా తూర్పుగోదావరి జిల్లా పరిధిలో గల డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వము మరియు ఫోటోగ్రఫీ పోటీలు నన్నయ యూనివర్సిటీ క్యాంపస్ లో ఎన్టీఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరిగిందని జీబీఆర్ యాజమాన్యం తెలిపింది. ఈ పోటీలలో జి బిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొనగా బీఎస్సీ కంప్యూటర్స్ ఆనర్స్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పి పూర్ణ సింధు వ్యాసరచన పోటీలలో తృతీయ స్థానం సాధించిందని యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా పర్యాటక రంగం ఎంతగానో మన రాష్ట్రంలో అభివృద్ధి చెందవలసి ఉందని దీని ద్వారా దేశము యొక్క పేరు ప్రతిష్టలు అంతర్జాతీయంగా పెరుగుతాయని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రశాంతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ సుధాకర్, కామర్స్ అండ్ మేనేజ్మెంట్ హెచ్ ఓ డి ఉదయ భాస్కర్, టూరిజం ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు. పై పోటీలలో పాల్గొన్న విద్యార్థులను మరియు వ్యాసరచన పోటీలలో తృతీయ స్థానం సాధించిన విద్యార్థినిని కళాశాల కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి కొండబాబు, పాలకవర్గ సభ్యులు జి.రామారెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ పీ అబ్బాయి రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పిఆర్ఎల్ స్వామి డిగ్రీ కళాశాల డైరెక్టర్లు. బి. రత్నారెడ్డి , డి వి ఆర్ ఎ పాపిరెడ్డి ,కే హరినాథరెడ్డిలు జి, జగన్నాథరెడ్డి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ ఆనందరావు ఇతర అధ్యాపక బృందం లుఅభినందనలు తెలియజేసినారు.

## చంద్రబాబు కు కుటిల నీతి రాజకీయాలకు తగదు



అనపర్తి వ్యవసాయ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 28: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, రామవరం గ్రామంలో గ్రామ దేవత బాపనమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వై ఎస్ ఆర్ సి పి నాయకులు కార్యకర్తలు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటిల రాజకీయాలకు కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి కూడా అతీతుడు కాదని నిరూపించారని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించి పేర్కొన్నారు. ఈ సందర్బంగా సబ్బెళ్ల మాట్లాడుతూ వైయస్ ఆర్ సి పి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వనపర్తి నియోజకవర్గం రామవరం గ్రామంలో స్థానిక గ్రామదేవత బాపనమ్మ తల్లి ఆలయం నందు గ్రామ వై ఎస్ ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారన్నారు. ఒక పక్క ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో సహా కూటమి నాయకులు తిరుపతి లడ్డు తయారీ నేతిలో కల్తీ జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని, అయితే టీటీడీ కార్యనిర్వహణ అధికారి మాత్రం ఆ నేతితో లడ్డూలు తయారు చేయలేదని ఆ నేతిని వెనకకు పంపించేసామని చెప్పారని, అయినా కూడా చంద్రబాబు నాయుడు తన స్వార్థ రాజకీయాల కోసం వెంకటేశ్వర స్వామిని వాడుకుంటూ చంద్రబాబు కుటిల రాజకీయాలకు వెంకటేశ్వర స్వామి కూడా అతీతుడు కాదని నిరూపించారని, దైవం అన్ని పరిశీలిస్తుందని తప్పకుండా అసత్య ప్రసారం చేస్తున్నవారు తగు శిక్షపొందుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గొలుగూరి గోవిందరెడ్డి, పిహెచ్సి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడిమెట్ల వెంకటరెడ్డి, అనపర్తి వైఎస్సార్సీపిమండల పార్టీ అధికార ప్రతినిధి నల్లమిల్లి వెంకటరెడ్డి, పార్టీ నాయకులు కర్రి గాంధీ రెడ్డి, లంక ప్రసాద్, కర్రి గోపాలరెడ్డి,నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, కర్రి శ్యాం ప్రసాద్ రెడ్డి, మంతెన అప్పారావు నల్లమిల్లి బాబ్జి లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కాకినాడ కలెక్టరేట్ లో అంధ కారం తొలగించాలి

......నగరంలో 50శాతం వీధి దీపాలు వెలగడం లేదు

......కమీషనర్ సమీక్ష చేపట్టాలి.. దసరా సందర్భంగా వెలుగులు కల్పించాలిలి

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 28: కాకినాడ నగరంలో వీధి దీపాల నిర్వహణ దారుణంగా ఉందని కాకినాడ ప్రజలు పేర్కొంటున్నారు. జిల్లా కేంద్రం కలెక్టరేట్ ఆవరణ లో సగం దీపాలు వెలగడం లేదని సమస్యలు తెలపనాకి కలెక్టరేట్ వెళ్లాలంటే చీకట్లో భయభ్రాంతులకు గురవుతున్నామని, ఇదే రీతిగా నగరంలో 50శాతం దీపాలు వెలిగించడానికి కాకినాడ కార్పొరేషన్ తూతు మంత్రంగా నడుస్తుందని పేర్కొన్నారు. గడచిన వినాయక చవితి టైమ్ లోనూ ఇదే దుస్థితి కొనసాగిందన్నారు. దశమి ఉత్సవాలు పిల్లలకు సెలవులు వస్తున్న సందర్భంలో దేవాలయాలకు పార్కులకు వెళ్ళే అవకాశం ఉన్నందున వీధి దీపాల నిర్వహణ మెరుగు పరచాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు. అంధకార వాతావరణం వలన త్రిపురసుందరీ ఆలయం వీధుల్లో అసాంఘిక వాతావర ణం పెరిగిందన్నారు. ఇదే పరిస్థితి అన్ని చోట్ల వుందన్నారు. వీధి దీపాల కాంట్రాక్ట్ ఇవ్వక పోవడం తగిన సిబ్బంది ఉద్యోగుల నిర్వహణ కరువవ్వడం వలన అర్ధాంధకారం రాజ్యమేలుతోందన్నారు. కలెక్టరేట్ లో జాతీయ జెండా చుట్టూ వున్న ఫ్లడ్ లైట్స్ కూడా వెలగడం లేదన్నారు. పగటి పూట ప్రజా సమస్యల పరిష్కా రంలో వెలుగు ప్రసా దించే కలెక్టరేట్ ను రాత్రి వేళల్లో చీకట్లోకి నెట్టేయడం కార్పొరేషన్ కు కాకినాడ ప్రజలు తగదన్నారు. కమీషనర్ సమీక్ష చేపట్టి నగరానికి వెలుగులు విరజిమ్మే విధంగా కాకినాడ కార్పొరేషన్ చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## నిజం చెపుతాం దినపత్రికలో పనిచేయడానికి రంగారెడ్డి జిల్లాలో విలేకరులు కావలెను

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సీనియర్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాలకు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు.

9951409384,6305915308.

కావలసిన మండలాలు

రంగారెడ్డి జిల్లాలో

1. కడ్తాల్,

?2. ఆమనగల్, 3.తలకొండపల్లి, 4.కందుకూర్,

5.ఇబ్రహీంపట్నం, 6.కొత్తూర్,

7. చౌదర్ గూడెం, 8.బాలాపూర్,

9.పరూక్ నగర్, 10.గండిపేట,

11.హయత్ నగర్,

12. కొందుర్గ.


# నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి

### - పంపిణీ చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో సర్వే చేసి అనర్హులను తొలగించాలి
### - సెప్టెంబర్ 30 సోమవారం రోజున డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా



సిరిసిల్ల, సెప్టెంబర్ 28(నిజం చెపుతాం)సిరిసిల్ల పట్టణంలోని బి.వై. నగర్ లోగల సిపిఎం కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ ఈనెల 30 వ తేదీ సోమవారం రోజున డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల డ్రా లో ఇండ్లు రాని వాళ్లందరికీ మరియు డ్రా లో వచ్చి కూడా డబుల్ బెడ్ రూమ్ అందించని వాళ్లందరికీ వెంటనే ఇండ్లు అందించాలని కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం సిపిఎం ఆధ్వర్యంలో చేయడం జరుగుతుందని,గత ప్రభుత్వం ఎన్నో సర్వేలు చేసి ఎంపిక చేసి డబల్ బెడ్ రూమ్ ఇస్తామని ఆశలు కలిపించి చివరకు ఆశలు అడి ఆశలు చేయడం జరిగిందన్నారు.పోరాటం సందర్భంగా డ్రా లో రాని వాళ్ళందరికీ స్థలమిచ్చి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం అందిస్తామని చెప్పి సిరిసిల్ల ఎమ్మెల్యే మాజీ మంత్రి కేటీఆర్ గారు 44 మందికి ఇంటి స్థలం పట్టాలు అందించారే తప్ప స్థలాన్ని చూపించలేదని పేదవాడికి ఇల్లు అనేది ఆత్మగౌరవం దానికోసం ఎన్నో ఏళ్ల సంధి ఎదురు చూడడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం వచ్చి పది మాసాలు అవుతున్నా ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ చేపట్టడం లేదని సిరిసిల్లలో నిర్మాణం పూర్తయి ఉన్న దాదాపు 250 ఇండ్లు పంపిణీ చేయకుండా అలాగే నిరుపయోగంగా ఉన్నాయని అవి అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయన్నారుప్రభుత్వం అధికారులు అనేకసార్లు సర్వేలు చేసి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన చాలామంది అనర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రావడం జరిగిందని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసి చాలా రోజులు అవుతున్నప్పటికీ అక్కడ చాలా మంది ఉండడం లేదని మళ్లీ ఒకసారి సర్వే చేసి అనర్హులను తొలగించి అర్హులకు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.. సెప్టెంబర్ 30 సోమవారం రోజున కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు సిరిసిల్ల పట్టణంలో అర్హులై కూడా డబల్ బెడ్ రూమ్ డ్రాలో పేర్లు రాని వారందరూ గతంలో పోరాటం చేసిన సందర్భంగా పట్టాలు వచ్చినవారు , డ్రాలో పేరు వచ్చి కూడా ఇంకా ఇండ్లను కేటాయించిన వారందరూ తప్పకుండా సోమవారం రోజు ఉదయం 10 గంటల వరకు కలెక్టర్ కార్యాలయం వద్దకు రావాలని తెలిపారు.. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ , నక్క దేవదాస్ , నల్ల బాబు , కోడం శివ , కోసరి సత్యనారాయణ , సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు

## జీవో 25ను వెంటనే సవరించాలి

### - మార్వాడి గంగరాజు,బిటిప రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



ఎల్లారెడ్డిపేట , సెప్టెంబర్ 28(నిజం చెపుతాం)ఉపాధ్యాయుల సర్దుబాటు (వర్క్ అడ్జస్ట్మెంట్) విడుదలైన జీవో నెంబర్ 25 ని సవరణ చేయాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు ఈ రోజు భోజన విరామ సమయంలో బండలింగంపల్లి ఉన్నత పాఠశాలలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్బంగా మార్వాడి గంగరాజు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని విడుదలైన జీవో నెంబర్ 25 శాస్త్రీయంగా లేదని పేర్కొన్నారు .11 నుంచి 60 వరకు విద్యార్థులకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులే బోధించడం అనేది పరోక్షంగా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయటమేనని,తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడును ఏర్పాటు చేసి బోధిస్తే విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుందని అన్నారు.ఒకవైపు కొత్త డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను నింపుతామని, మరోవైపు డీఎస్సీ 2008 లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని తెలుపుతూ ఉపాధ్యాయ పోస్టులను హేతుబద్ధీకరించటం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు . జీవో నెంబర్ 25 ద్వారా హేతుబద్ధీకరించితే ఉపాధ్యాయులందరినీ ఎక్కడ ఉంచుతారు. వీరు బోధించడానికి పాఠశాలల్లో ఖాళీలు ఉంటాయా ఈ అంశంపై విద్యాధికారులు ఆలోచించకుండానే, ఉపాధ్యాయ సంఘాలతో ఎటువంటి చర్చలు లేకుండానే జీవోలు విడుదల చేయటాన్ని జాక్టో ఖండిస్తుందని,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సీనియార్టీని గుర్తించకుండా ఎంఎన్వో లు ఉన్న వారందరినీ మండల విద్యాధికారిగా ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వడంపై నిరసనను తెలియజేస్తున్నామన్నారు .. ప్రతి మండలానికి ఒక పూర్తి స్థాయి ఎంఈఓ నియమించటాన్ని హర్షిస్తున్నమన్నారు.కానీ దీనిలో ప్రధానోపాధ్యాయుల సీనియార్టీని పాటించి సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ లుగా బాధ్యతలు అప్పగించాలని జాక్టో కోరుకుంటుందని తెలిపారు

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 28(నిజం చెపుతాం) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అధ్యర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు.ఈ సందర్బంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు అక్కెం నాగరాజు మాట్లాడుతూ 23 ఏళ్ళ వయస్సులో ఉరి తాడుని ముద్దాడిన దేశ భక్తుడని,దేశం కోసం అతి చిన్న వయస్సులో ప్రాణాలను ఇచ్చిన భారతమాత పుత్రుడు భగత్ సింగ్ దేశం కోసం అనేక ఉద్యమాలు చేసి స్వాతంత్రమే లక్ష్యంగా స్వాతంత్ర పోరాటంలో అనుచిత పోరాటం చేసి ప్రాణాలు అర్పిచాడని అతని జీవిత చరిత్ర ను ఆదర్శ0గా తీసుకుని నేటి యువత సమాజ సేవలో దేశసేవలో అనునిత్యం దేశ అభివృద్ధి కోసం అందరు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు అక్కెం నాగరాజు, చొప్పరి సునీల్, దాసరి సాయి చరణ్, రాహుల్, ప్రభాస్, శివ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్, బుక్స్, జామెంట్రీ బాక్స్ పంపిణీ



సిరిసిల్ల, సెప్టెంబర్ 28(నిజం చెపుతాం) యూత్ ఫర్ సేవ మరియు భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట ఉన్నత పాఠశాలలో గురువారం రోజున పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్, బుక్స్, జామెంట్రీ బాక్స్ మరియు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ బుక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. ఎం శ్రీనివాస్ చేతులమీదుగా ఉచితంగా పంపిణిచేశారు . ఈ సందర్భంగా భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు మరియు శివ జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు గత ఐదు సంవత్సరాల నుంచి ఉచితంగా పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం అక్కినపల్లి నాగరాజు మరియు శివజ్యోతిలను శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.ఎం శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు కె.పద్మ, కె .రవి, అంజలి, ఎం.రమ జి. శ్రీనివాస్, వి.మధుసూదన్, హరిత రాణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం లో మరోసారి విజిలెన్స్ అదికారుల దాడులు

### - వారంలోనే రెండోసారి రికార్డుల తనిఖీలు
### - విజిలెన్స్ తనిఖీ ల తో పలువురి అధికారుల అందోళన



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 28(నిజం చెపుతాం)సిరిసిల్ల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మరోసారి పౌరసరాఫరాల శాఖ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు.. ఇటీవల భర్తీ చేసిన రేషన్ డీలర్ దుకాణాల నియామకంలో అవకతవకలపై విచారణ చేస్తున్నారని తెలియవస్తుంది. నియోజకవర్గంలో ప్రభుత్వం భర్తీ చేసిన రేషన్ డీలర్ దుకాణాలను కాంగ్రెస్ నేతలు అమ్ముకున్నారు అని ఆరోపణలు ఉన్నాయి.ఆరోపణల ఆధారంగానే వారంలోని రెండుసార్లు విజిలెన్స్ అధికారులు రికార్డులు తనిఖీలు నిర్వహించారని పలువురి భావన.అంతే కాకుండా ఈ తనిఖీ ల వివరాలు గోప్యంగా ఉంచడంతో జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. ఈ మధ్యకాలం లోనే కార్యాలయంలో తనిఖీలు రెండుసార్లు నిర్వహించడంతో ఈసారైనా పూర్తిగా విచారణ చేపట్టారని భావించాల్సి వస్తుంది. పూర్తి వివరాలు త్వరలో నే వెలుగులోకి వస్తాయేమోనని పలువురు భావిస్తున్నారు.చూడాలి తనిఖీ లో ఏలాంటి విషయాలు బయటకు వస్తాయో....?

## మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ వీప్



రుద్రంగి, సెప్టెంబర్ 28, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో రెడ్డీస్ ఫంక్షన్ హాల్లో రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా శనివారం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాబ్ మేళాకు జిల్లాతో పాటు హైదరాబాద్ వివిధ జిల్లాలకు చెందిన పలు ప్రైవేటు కంపెనీలు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అక్కడ ఏర్పాటు చేసిన ఆయా సంస్థల స్టాల్స్ ను సందర్శించారు. ఆయా సంస్థల్లో ఎందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారు? ఉద్యోగం చేసేది ఎక్కడ? చేసే పని ఏమిటి? వేతనాలు ఎంత ఇస్తారు? వసతి సౌకర్యం కల్పిస్తారా తదితర అంశాలపై ఆరా తీశారు. దాధాపు రెండు వందలకు మందికి పైగా యువతి, యువకులు ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంఎంజె ఇనిస్ట్యూట్ ఆఫ్ క్యాన్సర్ హాస్పిటల్ మెడికల్ క్యాంపు సదస్సులో పాల్గొన్న కెకె




రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 28, (నిజం చెపుతాం) జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం రాజన్న సిరిసిల్ల జిల్లాలో శనివారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎం ఎం జె ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ద్వారా కెసిఆర్ నగర్ రాజన్న సిరిసిల్ల యందు ఫ్రీ మెడికల్ క్యాంప్( వైద్య శిబిరం) ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేకే మహేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలు దినచర్యల లో భాగంగా ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులను నివారించి క్యాన్సర్ రహిత జిల్లాగా ఉంచాలని తెలిపినారు. కెసిఆర్ నగర్ ప్రజలు ఈ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వసంతరావు మాట్లాడుతూ ఎంఎన్జె క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాదు సహకారంతో క్యాన్సర్ క్యాంపులు నిర్వహించడం వలన ప్రజలలో క్యాన్సర్ గురించి( బ్రెస్ట్ క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్) అవగాహన కల్పించడంతో పాటు ఎంఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ శ్రీనివాస్ కి అభినందనలు తెలిపినారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మట్ట రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో క్యాన్సర్ క్యాంపులు నిర్వహించడం వల్ల ప్రజలు చైతన్యవంతం, క్యాన్సర్ కేసులు రాకుండా నివారించ వచ్చునని, వ్యవసాయ పద్ధతుల్లో మందులు వాడకుండా పకృతి సిద్ధంగా పంటలు పండియాలని రైతుల కు ఈ సందర్భంగా తెలిపినారు. డాక్టర్ చతుర్వేది గారు మాట్లాడుతూ ప్రతి కుటుంబం నుంచి ఆడవారు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకో వాల్సిందిగా ఈ క్యాన్సర్ రాకుండా హెచ్ పి వి వ్యాక్సిన్ వేసుకోవాల్సిందిగా అవగాహన కల్పించినారు. వాణి టీడీఎఫ్ మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులను వాడవద్దని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ క్యాంపు నందు 168 మందికి పరీక్షలు నిర్వహించి, అందులో నోటి క్యాన్సర్ 33, రొమ్ము క్యాన్సర్23, గర్భాశయ క్యాన్సర్35 పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, పోగ్రామ్ అధికారి నహీమ్ జహన్, డాక్టర్ స్నేహ, డాక్టర్ రేఖ , డాక్టర్ దీప్తి, డాక్టర్ భాష, డిప్యూటీ డెమో రాజకుమార్, బాలయ్య హెచ్ ఈ, సిహెచ్ఓ సత్యనారాయణ, సతీష్ , ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఈ కలియుగంలో ప్రత్యక్షంగా కనిపించే దేవుడే గాలిపేల్లి కుమార్

కరీంనగర్, సెప్టెంబర్ 28, ( నిజం చెపుతాం) సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడు డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ. %ూ%ం. రక్త కణాలు అత్యవసరంగా అవసరం ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని రాత్రి 11-30 నిమిషాలకు నాకు ఫోన్ ద్వారా తెలియజేయగా ఆ రాత్రి మా తమ్ముడు సామాజిక కార్యకర్త కుమార్ కు ఫోన్ చేయగా తానే స్వయంగా బొమ్మకల్ గ్రామం నుండి వెళ్లి కరీంనగర్ బ్లడ్ బ్యాంకులో %ూ%ం. రక్త కణాలు ఇచ్చి మరోసారి దేవుడు అనిపించుకున్నాడు రోజు ఎంతోమంది రక్తం అవసరం పడి బాధపడుతున్న వారికి నేను ఫోన్ చేయగానే ఎంతోమందికి రక్తము రక్త కణాలని ఇప్పించి ప్రాణాలు కాపాడుతున్న కుమార్ కు మా పెద్దపల్లి జిల్లా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తమ్మునికి జీవితాంతం ఇలాగే రుణపడి ఉంటాను అని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను ఆ భగవంతుని ఆశీస్సులతో ఇంకా ఎంతోమందికి ఇలా సేవలు చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటూ తుమ్మ రాజ్ కుమార్ వ్యవస్థాపక అధ్యక్షులు యువ సంకల్ప ఫౌండేషన్.

## సోమశిల గ్రామానికి జాతీయ అవార్డు వచ్చిన సందర్బంగా అభినందించిన సీనియర్ ఐఏఎస్ అధికారి గౌరవ్ ఉప్పల్

### - మంత్రి జూపల్లి కృష్ణారావు కృషి వల్లే రాష్ట్రానికి జాతీయ అవార్డు



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 28ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తో సమావేశం తెలంగాణ రాష్ట్రంలోని సోమశిల గ్రామానికి స్పిచువల్, వెల్నెస్ కేటగిరి లో జాతీయ అవార్డు వచ్చిన సందర్భంగా గతంలో నల్గొండ జిల్లా కలెక్టర్ గా పనిచేసిన సీనియర్ కలెక్టర్ అధికారి,ఢిల్లీ లోని రెసిడెంట్ కార్యాలయం కమీషనర్ గౌరవ్ ఉప్పల్ గారు సమయం ఇచ్చి జాతీయ అవార్డు అందుకున్నందుకు గాను సోమశిల గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.బి ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన అభివృద్ధి వల్లే నేడు తెలంగాణ రాష్ట్రానికి జాతీయ అవార్డు వచ్చిందని ఈ ఘనత వారికే దక్కుతుందని కేవలం వారి ప్రతినిధిగా మాత్రమే అవార్డు అందుకోవడం జరిగింది అని వారికి తెలియజేయడం జరిగింది.జూపల్లి నిరంతరం ప్రజా సేవలోనే ఉంటారని వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను గౌరవ్ ఉప్పల్ అన్నారు.అభినందించిన వారిలో గౌరవ్ ఉప్పల్ తో పాటుగా నిర్మల్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఉన్నారు...

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన: నందిమల్ల చంద్రమౌళి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 28 వనపర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే మెగారెడ్డి ఆదేశానుసారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గడపగడపకు వెళ్లి పంపిణీ చేసిన ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నందిమల్ల చంద్రమౌళి. మెట్టుపల్లి గ్రామానికి చెందిన జాజర్ల కొండన్న, జింకల ఈదన్న కు ఎమ్మెల్యే మెగా రెడ్డి కృషి వల్ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగం హనుమన్న, రంగం మన్యం, రంగం చిన్న కృష్ణయ్య, రవీంద్ర నాయక్ బాలు నాయక్ నందిమల్ల నిఖిల్ చంద్ర. మెట్టుపల్లి గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మెగా రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

## మృత్యుడి కుటుంబానికి 5,000/- రూపాయల ఆర్ధిక సహాయం



### - ఏర్వ సాయి ప్రసాద్ యాదవ్.

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 28 మానవత్వం చాటిన వనపర్తి జిల్లా యువనాయకుడు ఏర్వ సాయి ప్రసాద్ యాదవ్ వనపర్తి మండలం చీమనగుంటపల్లి తాండ కి చెందిన మూడవత్ మన్య నాయక్ అనారోగ్యం తో ఆకస్మాతుగా మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని తాండ యువనాయకులు మహేష్ నాయక్, నరేష్ నాయక్ సాయి యాదవ్ దృష్టికి తెలియపర్చగా వెంటనే స్పందించి మన్య నాయక్ కుటుంబానికి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

# మిర్చి రైతులకు నాబార్డ్ ద్వారా శిక్షణా కార్యక్రమాలు...

**- వికాస్ అగ్రి ఫౌండేషన్ సేవలు అభినందనీయం.**
**- నాబార్డ్ డిడియం రవి చైతన్య**

మంగపేట,సెప్టెంబర్28 (నిజం న్యూస్)మిర్చి రైతుల కోసం రైతు శిక్షణ కార్యక్రమాలు విజ్ఞాన యాత్రలు నిర్వహిస్తామని జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణ అభివృద్ధి బ్యాంకు నాబార్డు వరంగల్ క్లస్టర్ ములుగు జిల్లా డెవలప్మెంట్ మేనేజర్ తంగా రవి చైతన్య అన్నారు శనివారం ఆయన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి తో కలిసి మండలంలోని బోరు నరసాపురం అకినేపల్లి మల్లారం గ్రామాల్లో పర్యటించారు మంగపేట మండలం బోరు నరసాపురం గ్రామంలో స్థానిక రైతులతో కలిసి మిర్చి క్షేత్రాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎర్ర బంగారం విస్తీర్ణం రోజు రోజుకు పెరుగుతోందని మిర్చిలో నాణ్యతా ప్రమాణాల పెంపు ఎగుమతికి అనువైన సాగు పద్ధతులను రైతులు పాటించేందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు రైతు విజ్ఞాన యాత్రలు త్వరలో నిర్వహిస్తామని అంతేకాకుండా మహిళా రైతులు మరియు మహిళా వ్యవసాయ కూలీలకు ఎల్ ఈ డి పి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన తెలిపారు గత సంవత్సరం వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కమలాపురం బోరు నరసాపురం అకినేపల్లి మల్లారం గ్రామాల నుండి ఎంపిక చేసిన మిర్చి రైతులను జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు విజ్ఞాన యాత్ర క్యాట్ నిర్వహించి రైతులకు శిక్షణ ఇప్పించామని ఆ రైతు శిక్షణ ఫలితాల విశ్లేషణ కోసం ఈరోజు తాను మిర్చి క్షేత్రాలను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు వ్యవసాయ రంగంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ ద్వారా ఎల్ఈడి పి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించటంతో పాటు వందమందికి పైగా రైతులను విజ్ఞాన యాత్రకు పంపించమన్నట్లు తెలిపారు వికాస్ అగ్రి ఫౌండేషన్ చైర్మన్ మరియు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ మిర్చి రైతులకు సాంకేతిక శిక్షణ కార్యక్రమాలతో పాటు రాయితీపై ఉపకరణాలు అందజేసే విధంగా



ప్రత్యేక ప్రాజెక్టు అమలు చేయాలని కోరారు అంతేకాకుండా మంగపేట మండలంలో గత ముప్పై సంవత్సరాలుగా వరి విత్తన ఉత్పత్తి పెద్ద ఎత్తున చేస్తున్నారని వరి విత్తన రైతుల కోసం నాబార్డ్ నుండి ప్రత్యేక ప్రాజెక్టును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వన సమాఖ్య ప్రాజెక్టు కో ఆర్డినేటర్ జి రమేష్ వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్లు నేలపట్ల వసంత రెడ్డి చెట్టిపల్లి తిరుపతిరావు మరియు ఆయా గ్రామాల స్థానిక రైతులు పాల్గొన్నారు

# రామక్రిష్ణ పూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి

రామగుండం సెప్టెంబర్ 28, నిజం న్యూస్. బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం,భరోసా కల్పించాలి:పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ పూర్ పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి) కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ల విజిట్ లో భాగంగా ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ గారు ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీస్ స్టేషన్ సిసిసి పిటిషన్ ల వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్,ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు, మిస్సింగ్ మరియు క్రైమ్ కేసులలో ఆధారాలు సేకరణ, ఫిర్యాదులు అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఎస్ఓపి ప్రకారం విచారణ, ఆధారాలను, సాక్ష్యాలను సేకరించడం ప్రధానమైన సాక్షులతో వెంటనే మాట్లాడి వివరాలు సేకరించాలి అని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు,లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, రాబోయే పండుగల సమయంలో బందోబస్తు ఏర్పాటు, కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు.బ్లూ క్లోట్స్,పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు,డిసి లు,సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను,పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. సీపీ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,వారు చేస్తున్న విధులు,పని







తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి. మహిళలు,పిల్లలు, సీనియర్ సిటిజెన్ లతో మర్యాదగా మాట్లాడాలి ప్రవర్తించాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా,విక్రయం,అక్రమ రవాణా,సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా..ఉంచాలని అధికారులకు సూచించారు.బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్,బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి,ఎస్ఐ రాజశేఖర్ ఉన్నారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

**- స్కాలర్షిప్ లు ఇవ్వాలని అడిగితే అరెస్టులు చేయడం దుర్మార్గం.**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్,కో కన్వీనర్ పట్ల మధు, గుగులోతు సూర్య ప్రకాష్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28,( నిజం న్యూస్)విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి మహా గర్జన ధర్నా నిర్వహించారు.ధర్నా అనంతరం ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులను హైదరాబాద్ ఇందిరా పార్కు దగ్గర అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి అక్రమ కేసులు నమోదు చేశారు, చేసిన కేసులు ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద సెంటర్ వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం చూపకుండా అరెస్ట్ చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 8000 వేల కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేవని సంక్షేమ హాస్టళ్ల సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. మెస్ చార్జీలు పెంచాలి అని డిమాండ్




చేశారు.ప్రైవేటు విద్యా సంస్థలలో ఫీజు దోపిడీ అరికట్టాలని అని అన్నారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఖబర్దర్ రేవంత్ రెడ్డి విద్యా రంగ సమస్యలు పరిష్కారం చూపకుండా ఉంటే త్వరలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేస్తాం అని హెచ్చరించారు. ఎన్ని కేసులు పెట్టి జైలులో పంపిన ఎస్ ఎఫ్ ఐ విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తుందిఅనిఅన్నారు.ఈకార్యక్రమంలోనాయకులుజస్వంత్,వీరన్న,ప్రవీణ్,సురేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**- అంగన్ వాడి కేంద్రాలలో గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహార లోపం కలగకుండా పౌష్టిక ఆ హారం అందించాలి.**
**- ఇంటింటి సర్వే నిర్వహించి ఫీవర్ తో బాధపడుతున్న వివరాలు సేకరించి మందులు అందించాలి.**
**- వసతి గృహాలలో నేను ప్రకారం బ్రేక్ ఫాస్ట్ భోజనం అందించాలి.**
**- సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపల్స్ నిత్యం పిల్లలను గమనిస్తూ ఉండాలి.**
**- వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇచ్చే వైద్య పరీక్షలు నిర్వహించాలి.**
**- జిల్లాలోని గార్ల మండలాలలో విస్తృత ఆకస్మిక పర్యటనలు చేసిన కలెక్టర్.**
**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28, (నిజం న్యూస్) శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లాలోని గార్ల మండలాల్లో విస్తృత ఆకస్మిక పర్యటనలుచేశారు,గుంపెళ్లగూడెం, అంగన్వాడి కేంద్రం, మెడికల్ క్యాంపు,గార్ల మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా పరిషత్ హై స్కూల్, ఎస్సీ బాయ్స్ హాస్టల్, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలఅంగన్వాడీ కేంద్రం, పల్లె దవాఖాన, ములకనూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్, మండల ప్రజా పరిషత్ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు, పౌష్టిక ఆహారం లోపం కలిగిన పిల్లలకు, పౌష్టిక ఆహారంఅందించాలని,షెడ్యూలు ప్రకారం వారికి కావలసిన పౌష్టిక ఆహారాన్ని (న్యూట్రిషన్ ఫుడ్) అందించాలన్నారు, ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో సీజనల్ వ్యాధులకు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా వైద్య క్యాంపులునిర్వహించాలన్నారు, ఇంటింటి సర్వే నిర్వహించి ఫీవర్ తో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి వారికి మందులు అందించాలని, ముందస్తు అవగాహన కల్పించాలని అన్నారు, వసతి గృహాలలో మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ భోజనం అందించాలని సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపల్స్ ,నిత్యం పిల్లలను గమనిస్తూ ఉండాలని, వైద్య ఆరోగ్యశాఖచే వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు నాణ్యమైన, మధ్యాహ్నం భోజనం, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా



ఆహ్లాదకరమైనవాతావరణంలోవిద్యాబోధనలుఅందించాలన్నారు, మన ఊరు- మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అన్ని పనులను వెంటనే పూర్తి చేయాలి అన్నారు, పాఠశాలల్లోని క్లాస్ రూమ్, వంట గదులను, డైనింగ్ హాల్, తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు, జిల్లాలో వైద్యం, విద్య, ఆరోగ్యం, సానిటేషన్, లపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, ఈ కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయి అధికారులను మండలాలకు%జా% ప్రత్యేక అధికారులుగా నియమించి నిత్యం పర్యవేక్షించడంజరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత వైద్య సిబ్బంది, స్త్రీ సంక్షేమ శాఖ, పాఠశాలప్రధానోపాధ్యాయులుహాస్టల్ వార్డెన్స్ తదితరులు ఉన్నారు.

## బురద గుంతల తో ప్రయాణం నకు ఇబ్బందిగా వున్నా పాపయ్యపేట్ రోడ్డు



చెన్నారావు పేట్ రిపోర్టర్ సెప్టెంబర్ 28(నిజం న్యూస్ ) నిత్యం ప్రజలు ప్రయాణం చేసే పాపయ్యపేట్ అంతర్గత రోడ్డు మరియు పాపయ్య పేట్ నుండి ఎల్లాయిగూడెం పోయే రోడ్డు నర్సంపేట కు వెళ్లే రోడ్డు గుంతలమై ప్రమాదాలకు దారి తీస్తున్నాయి కావున గ్రామ పంచాయతీ అధికారులు తగుజాగ్రత్తలు తీసుకోని ప్రమాదల నివారణకు తోడ్పాటు చేయాలి అని కోరుకుంటూన్నారు

## కక్షపూరితంగానే పొంగులేటి పై రకరకాల దాడులు



గార్ల, సెప్టెంబర్ 28, నిజం న్యూస్:-తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసాలపై, కక్షపూరితంగానే ఐ టి దాడులు చేయడం రాజకీయ చర్యల్లో భాగమని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరి వెంకటరామయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్ గార్లు మాట్లాడుతూ 2014 నుండి ఇప్పటివరకు జరిగిన ఈ డి, ఐ టి, సి బి ఐ ,దాడులన్నీ ప్రతిపక్ష నేతలు పైన మాత్రమే జరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడటాన్ని చూస్తూ తట్టుకోలేక బీఆర్ఎస్, బిజెపి కలిసి చేపిస్తున్న దాడులు అని గత పది ఏళ్లలో ఎన్నడూ లేని దాడులు నిత్యం లానుగా ఎన్నికల ముందు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటి పై దాడులు నిర్వహించడం కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తున్నాయని, రాష్ట్రంలో ప్రజా పాలన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనతం సత్యనారాయణ రెడ్డి బానోత్ హోథిరం నాయక్, జర్పుల పృధ్వీ రాజ్ నాయక్, భాస్కర్ నాయక్, జి రాజేష్, భీమా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- గరీబ్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్**

వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 28 నిజం న్యూస్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నగరపాలక సంస్థ 16వ డివిజన్ పరిధి గరీబ్ నగర్ లో పారిశుద్ధ్య మరియు వాటర్ సప్లై కి సంబంధించిన పలు సమస్యలపై గ్రామంలో పలు వీధిలలో మున్సిపల్ సిబ్బంది మరియు గ్రామ పెద్దలతో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ మాట్లాడుతూ గ్రామంలో పలు వీధులలో గల్లీలో పెరిక పైన చిత్తాను మరియు మురుగు కాలువలు శుభ్రం చేయడం లాంటి శానిటేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ జవాన్ కు సూచించారు వాటర్ సప్లై లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వెంటనే ఉన్నంత అధికరణతో మాట్లాడి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు దోమలు ఈగలు వ్యాప్తి చెందకుండా మీరు వెంటనే అర్బన్ మలేరియా సిబ్బంది చే మందులు పిచికారి చేయడం మీరు నిల్వ ఉండే చోట ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది. అన్నారు ప్రజలు కూడా స్వీయ పరిశుభ్రత పరిరక్షణ పాటించాలని అన్నారు ఇంటి ఆవరణంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి ఈ సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పోగుల సంజీవ బొజ్జం తిరుపతి రాజారం ఎస్కే ఆజాద్ అశోక్ రామకృష్ణ మున్సిపాల్ జవాన్ రాజేష్ మున్సిపాలిటీ సిబ్బంది అర్బన్ మలేరియా సిబ్బంది గరీబ్ నగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామ్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 28 నిజం న్యూస్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ మొగిలిచర్ల లో క్రికెట్ అసోసియేషన్ పురుషుల అండర్ 19 వన్డే ఇంటర్ డిస్ట్రిక్ట్ లీగ్ కం నాకౌట్ టోర్నమెంట్ ను వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి ప్రారంభించాడు కూడా చైర్మన్ మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహపూర్వకంగా పోటీలో పాల్గొనాలని క్రీడాకారులకు సూచిస్తూ ఎలాంటి సహాయం కావాలన్నా నా వంతు సహకారం ఉంటుందని అన్నారు. క్రీడారంగంలో తెలంగాణలో మన వరంగల్ క్రీడాకారులు మంచి పేరు తేవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ క్రికెట్ జిల్లా కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ మాజీ కార్యదర్శి మారినేని ఉదయ్ భాను రావు ఉపాధ్యక్షులు భాష జమీర్ సహాయ కార్యదర్శి బసవరాజు ఉపేందర్ మాజీ సహాయ కార్యదర్శి బండారి ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు మట్టెడ కుమార్ తోట రాము సభ్యులు రామకృష్ణ ప్రణయ్ కోచ్ గోవిందు సింధు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## బిగ్ టివి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**చెన్నారావు పేట్ రిపోర్టర్ సెప్టెంబర్ 28(నిజం న్యూస్ ) చెన్నారావుపేట మండలంలోనిలింగాపురం గ్రామ పంచాయతీ వద్ద... బిగ్ టీవీ ఫ్రీ మెడికల్ క్యాంప్లలిత మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో... ఈనెల 29 న ఆదివారం..ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు జనరల్ వైద్యులతో పాటుచిన్నపిల్లల ప్రత్యేక వైద్యులు స్త్రీ వైద్య నిపుణులు... ఉచిత వైద్య సేవలు అందిస్తారు...**

## సీయం రేవంత్ రెడ్డికి సింగరేణీ మారుపేర్ల భాదితుల పోస్టు కార్డుల ఉద్యమం



రామగుండం సెప్టెంబర్ 28, నిజం న్యూస్. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో... సింగరేణి మారుపేర్ల బాదితుల సమస్యలను పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డులను తపాలా పెట్టెలో వేయడం జరిగింది. స్థానిక గోదావరిఖని పట్టణంలోని సూర్యనగర్ ప్రదాన తపాలా కార్యాలయం వద్ద సింగరేణి మారుపేర్ల తో ఇబ్బందులను ఎదుర్కొంటున్న,కార్మిక వారసుల సమస్యలను పరిష్కరించాలని పోస్టు కార్డుల ద్వారా..సీ.యం రేవంత్ రెడ్డికి విన్నవించడం జరిగింది.ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ ... సింగరేణి సంస్థలో కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకొని పనిచేసి,సంస్థ అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషించి,రిటైర్ అయిన కార్మికులు,వారిపై ఆధారపడ్డ వారి కుటుంబ సభ్యులు,వారి వారసులు మారు పేర్ల వలన ఉద్యోగాలు రాక,పెన్షన్లకు నోచుకోక,వైద్య సదుపాయాలు అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, భూపాలపల్లి బొగ్గు బావుల మీద సభలో సీయం రేవంత్ రెడ్డి ప్రస్తుత మంత్రుల సమక్షంలో,కార్మిక నాయకుల సమక్షంలో, కార్మికుల సమక్షంలో మారుపేర్ల సమస్యను మానవీయ కోణంలో వన్ టైమ్ సెటిల్మెంట్ క్రింద పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,ఈ మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని సీయం రేవంత్ రెడ్డి ని కోరుతూ పోస్టు కార్డులు పంపడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్సీపీ నాయకులు చెన్నూరి నాగరాజు,మొలుగూరి మహేష్,నాగుల శివకుమార్,సుందిళ్ల సూర్య, కుమ్మరి నాగార్జున, సింగరేణి మారుపేర్ల బాదితులు,లక్క శ్రావణ్,పాతపల్లి హరీష్,దొమ్మేటి రాజు, బొమ్మక కార్తీక్, వేగోళపు సునీల్,పొన్నం వెంకటేష్,పల్లె సంతోష్,బొమ్మక రాజయ్య,సత్యం తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య కాలనీ మహిళలకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే సతీమణి



రామగుండం సెప్టెంబర్ 28,నిజం న్యూస్. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని,స్థానిక ఐదో డివిజన్లోని దొడ్డి కొమరయ్య కాలనీలో దాదాపుగా 25 సంవత్సరాలుగా ఇండ్లు కట్టుకొని నివసిస్తున్న ప్రజలకు గత రెండు రోజులుగా రెవెన్యూ,మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది వచ్చి వివరాలు సేకరించిన నేపథ్యంలో.. ఆందోళనకు గురవుతుండగా విషయం తెలుసుకున్న మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,వెంటనే వారి సతీమణి మనాలి ఠాకూర్ ని,ఉదయం ఆ కాలనీకి పంపించి అక్కడ ప్రజల,సమస్యను తెలుసుకువడం జరిగింది.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సంభందిత అధికారులతో మాట్లాడుతానని చెప్పి, అధైర్యపడకూడవద్దని,ఎవరెన్ని అసత్యాలు చెప్పినా వినీ, ఆందోళన చెందవద్దని తప్పకుండా మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,కార్పొరేటర్ ఎండీ. ముస్తఫా,నాయకులు గట్ల రమేష్,ధూళికట్ట సతీష్,దబ్బేట సదానందం లతో పాటు,అధిక సంఖ్యలో కాలనీ మహిళలు ఉన్నారు.

## మాల్ రెడ్డి రామ్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన గాంధీ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28,( నిజం న్యూస్).తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్మాల్ రెడ్డి రామ్ రెడ్డినీ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినమాజీ ఎస్టీ సెల్ చైర్మన్ రామావత్ జగన్ లాల్ నాయక్ ,ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ గాంధీ నాయక్ బొకే ఇచ్చి శాలువా కప్పి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాల్ రెడ్డి రామ్ రెడ్డి తో అనేక విషయాల మీద మాట్లాడడం జరిగింది. వారు కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకునికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని చెప్పడం జరిగింది . వారితో పాటు గణేష్ నాయక్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, నేనావత్ శంకర్ నాయక్, ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి, చందు నాయక్, రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాస్ నాయక్, సురేష్ నాయక్,రామావత్ పాల్గొన్నారు.

## గుర్రం జాషువా కవిత్వంలో అంబేద్కర్ స్ఫూర్తి

### - కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28,( నిజం న్యూస్ )మహబూబాబాద్ పట్టణంలోని హనుమంతరావు నగర్ కాలనీలో గుర్రం జాషువా 129వ జయంతిని చాగంటి భాగ్యమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా కుల వివ్వక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు. ఆధునిక తెలుగు పద్య కవిత్వాన్ని మరో మలుపు తిప్పిన మహాకవి గుర్రం జాషువా బాపూజీ. బుద్ధుడు .క్రీస్తు. నడిపిన వజ్ర మార్గంలో నేనొక అజ్ఞాత ప్రవాసిని అని గుర్రం జాషువా సగర్వంగా ప్రకటించారు. అని రామ్మూర్తి అన్నారు. ఈ ముగ్గురు మూర్తుల ఉమ్మడి ప్రభావంతో ఆయన కవిత్వం మానవతా వాదానికి మేనిఫెస్టో లాగా దర్శనమిస్తుందని అన్నారు. తన మతం మానవత్వం అని గర్వంగా చెప్పుకున్నాడు ఆయన పద్యపు నడక ఆయన ఇంటి పేరు అయినా గుర్రపు నడకలైనత్వానిగా వినసొంపుగా ఉంటుంది. దళిత వర్గ జ్వాలలు స్ఫూర్తిగా ఆయన ప్రకాశించారు. పాండిత్యానికి జ్ఞానానికి కులం అవరోధం కాదని ఆయన నిరూపించాడు ఆయన తల్లిదండ్రులది ఆనాటికి కులాంతర వివాహం చేసుకున్నటువంటి పుణ్యమూర్తులు అందుకే గుర్రం జాషువా భారత సమాజంలో కుల రైతు సమాజం కోసం పరితపించి తన కవితల్ని సమాజాన్ని చేసినాడు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి మందుల మహేందర్ మచ్చ వెంకన్న చాగంటి భాగ్యమ్మ జక్కుల స్వరూప కవిత దుర్గమ్మ గాడి పెల్లి శ్యామ్ రేణుక కందుల చిన్న వెంకన్న శంకర్ కోట నాగమణి బొల్లంపల్లి లక్ష్మీ తుడుంబాబు గొల్లంపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల లాభాల బోనస్ వెనక మంత్రి వర్యులు శ్రీధర్ బాబు కృషి మరువలేనిది



రామగుండం సెప్టెంబర్ 28, నిజం న్యూస్. పని లేని కొందరు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. టీబీజీకేఎస్ ఒక మునిగిపోయిననవా.ఓడిపోయిన నెల తిరగకుండానే యూనియన్ పదవులకు రాజీనామా చేసి ఐ ఎన్ టి యు సి లో చేరడానికి కాంగ్రెస్ మంత్రులు చుట్టూ తిరుగుతున్న ముగ్గురు నాయకులు.ఐఎన్ టి యు సి లో..జాయిన్ అయిన 100 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఓసిపి-2 గేట్ మీటింగ్ లో కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్.తేదీ 28-09-2024 ఆర్ జీ-3 ఏరియా ఓసిపి-2 లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ కి ముఖ్య అతిథిగా హాజరై న తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావం తర్వాత అనేక సభలు పెట్టి సింగరేణికి మేలు చేస్తానని నమ్మవలికిన కెసిఆర్, ఇచ్చిన అనేక హామీలను నిలుపు కోలేక పోయాడని.. సింగరేణి సంస్థకు తెలంగాణ ట్రాన్స్ కో,జె న్ కో లు 30 వేల కోట్ల రూపాయల బకాయి పడితే,వాటిని చెల్లించటం కోసం చొరవ చూపాల్సింది పోయి,దానిని అడ్డుకొని సింగరేణి నీ దివాలా తియించాడని, శ్రీరాంపూర్ లో 2018 సంవత్సరంలో ఆత్మీయ సమ్మేళనం అని పెద్ద మీటింగ్ పెట్టి,సింగరేణికి ఒక రోజు సెలవు ప్రకటించి, బస్సుల ద్వారా కార్మికుల ను రప్పించి,గొప్ప గొప్ప హామీలు ప్రకటించాడు.కానీ ఒకటి కూడా అమలు జరపలేదని.కార్మికులకు 10 వేల కొత్త క్వార్టర్లు కడతానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన విషయం గుర్తు చేశారు.అంతే కాకుండా రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తానని చెప్పి దానీ గురించి అసలు ఆలోచన చేయలేదని పది కొత్త గనులను ప్రారంభిస్తానని వాటిలో భూగర్భగనులు కూడా ఉంటాయని ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి, కొత్తగనులు ప్రారంభించకపోగా...ఉన్న గనులు ఎనిమిదింటినీ మూయించాడని65 వేల కార్మికుల సంఖ్యను 45000 కుదించాడు.సింగరేణినీ అంతర్జాతీయ కంపెనీ చేయిస్తానని, సింగరేణి ద్వారా ఇండోనేషియాలో ఆస్ట్రేలియాలో బొగ్గు గనులు తవ్విస్తానని ప్రగల్బాడు పలికి ఒక్క ఇతర దేశంలో గనులు ప్రారంభించలేదని,కారుణ్య నియామకంలో కరోనా వల్ల మెడికల్ బోర్డు జరగకపోవడం వల్ల,అనేకమంది వారసులకు వయసు బారు అయింది.కాబట్టి వయోపరిమితి 35 నుంచి 40 ఏళ్ళకి పెంచాలని కార్మికులు మొత్తుకుంటే, అది చేస్తానని హామీ ఇచ్చి,ఆ మాట నిలుపు కొలేదని,కాంగ్రెస్ వచ్చిన నెలల వ్యవధిలో చేశామని చెప్పారు . కార్మికులు సరిహద్దులో సైనికులు లాంటి వారని, వారికి ఇన్కమ్ టాక్స్ నుంచి మినహాయింపు తెస్తానని చెప్పి అసెంబ్లీలో హడావిడి చేశాడు కానీ తర్వాత పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ మాయమాటలను కార్మికులు నమ్మలేదు, కాబట్టి కెసిఆర్ మోసాన్ని పసిగట్టి మొన్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు వారి కుటుంబ సభ్యులకు,ఆయనకు గట్టిగా బుద్ధి చెప్పారని, ఓడిపోయిన నెల తిరగకుండానే యూనియన్ పదవులకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరడానికి మంత్రులు చుట్టూ... తిరుగుతున్నారని,వారికి కొంచమైనా సిగ్గు ఉండాలని అన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 30 రోజుల్లోనే వారసత్వ ఉద్యోగాలకు వయోపరిమితి 35 నుంచి 40 సంవత్సరాల పెంచుతూ..నిర్ణయం తీసుకోవడం జరిగిందని రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి నిర్ణయం చేయటం జరిగింది అని,పెండింగ్లో ఉన్న 441 మంది డిపెండెంట్ లకు స్వయంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా.. ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగిందని,ఇది కాక టిఆర్ఎస్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో...కొన్ని ఉద్యోగ నియామక పరీక్షలో అక్రమాలు జరగా అటువంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు కంప్యూటర్ బేస్ టెస్ట్ ఆధారంగా 1580 మందిని ఉద్యోగాలకు తీసుకోవడం జరిగిందని,సింగరేణి విస్తరణ కోసం ప్రస్తుత థర్బల్ పవర్ ప్లాంట్ లో మరో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయటానికి టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, బి పవర్ హౌస్ ఉన్న ప్రాంతంలో మరో 800 మెగా వాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అంగీకరించడం జరిగిందని, సింగరేణి సంస్థకు సుస్థిర ఆర్థిక పునాదులు కల్పించడం కోసం సోలార్ పవర్ ను విస్తరించడం జరుగుతుందని,గతంలో కన్నా ఎక్కువ లాభాలు ఇచ్చిన కొందరు పని లేని వారు పని గట్టుకొని కార్మికులను తప్పు దోవ పట్టిస్తున్నారు. అని కార్మికులు గమనించాలి అని సింగరేణి అంతర్జాతీయ స్థాయికి చేర్చడానికి ఈ ప్రభుత్వము కృతనిచ్చేయంతో ముందుకు పోతున్నతరుణంలో పనిగట్టుకొనికార్మికులను అనవసరంగా రెచ్చగొట్టి, పబ్బం గడుపుకోవద్దని హితవు చెబుతున్నాను. అనంతరం ఐ ఎన్ టి యు సి పై,ఆకర్షితులై100 మంది వివిధ యూనియన్ల నుండి జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో..ఐఎన్టియుసి లో జాయిన్ అయ్యారు . ఆర్ జీ-3 వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి,ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి,సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్,యాదవ్,పిట్ సెక్రెటరీ మనోహర్, నాయకులు రామరావు, కుమార్,ఓదెలు, కొమురయ్య,కాంట్రాక్ట్ కార్మికుల సంఘం నాయకులు ఉడుత శంకర్, కిరణ్ రెడ్డి,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్య శాఖ ఉద్యోగులకు వరల్డ్ హార్ట్ డే అవగాహన సదస్సు





ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్28 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: తెలంగాణ ప్రభుత్వ కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశాల అనుగుణంగా ముందస్తుగా ఆరోగ్య సిబ్బందికి పరీక్షలు చేయాలని ఆదేశాలు ఉన్నందున ఈరోజు ' వరల్డ్ హార్ట్ డే' అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఏర్పాటుచేసిన, ఈ అవగాహన సదస్సుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. అప్పయ్య అధ్యక్షత వహించి, మాట్లాడుతూ మన శరీరంలో అతి ముఖ్యమైన భాగం గుండె అని , ఆ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు ఒక గంట కాలి నడక , ఎక్సర్సైజ్ చేయాలని , ఎక్కువ పీచు పదార్థాలు ఉన్న పండ్లను కూరగాయలను ఎక్కువగా వాడాలని, నూనెలో వేయించిన వేపుల్ల కూరగాయలకు, ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్య సిబ్బందికి తెలియజేశారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ , గ్రామాలనుసందర్శించినప్పుడు అక్కడ ఉన్న ప్రజానీకానికి, వృద్ధులకు, యువకులకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించాలని,తంబాకు ,సిగరెట్లు ఆల్కహాలు మొదలైన దుర అలవాట్లకు దూరంగా ఉండాలని , లేనిచో అనారోగ్యాలకు గురి అవుతారని, ప్రజలకు అవగాహనను కల్పించాలని కోరారు. అటు తర్వాత అవగాహన సదస్సు వచ్చిన ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలందరికీ హెల్త్ ప్రొఫైల్, బిపి ,షుగర్ , పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్. విపిన్ కుమార్ ,జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్. పవన్ కుమార్. డాక్టర్ రణధీర్, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రసాద్. డాక్టర్ ప్రేమ్ సింగ్ ,సామాజిక ఆరోగ్య అధికారులు దుర్గారావు, పూర్ణ సంపత్ రావు, డిప్యూటీ డెమో .సంపత్, ఎంపీహెచ్వో సురేష్ ,సబ్ యూనిట్ ఆఫీసర్ .భూపాల్ రెడ్డి ,సూపర్వైజర్స్ దేవేందర్, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ సేవ సర్వీసు ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవు

### - జిల్లా మేనేజర్ దేవేందర్.



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్28 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మీసేవ సర్వీసులలో ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని %ా %సర్వర్ సమస్య పరిష్కారం చేశామని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు.అన్ని రకాల సాంకేతిక సమస్యలను నివృత్తి చేశాం.అన్ని రకాల మీసేవ సర్వీసులకి మీసేవ కేంద్రాల్లో అప్లికేషన్ చేసుకోవచ్చు హైదరాబాద్ మీసేవ స్టేట్ డేటా సెంటర్ లో కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా మీసేవ సర్వీసుల విషయం లో ప్రజలకు కొంతవరకు జాప్యం జరిగినది. సర్వర్ సమస్య వలన కొంత వరకు డేటా లాస్ అయింది. దానికి అనుగుణంగా జులై 10 నుండి సెప్టెంబర్ 12 వరకు అప్లికేషన్ చేసుకున్న దరఖాస్తులు ఏవైతే అప్రూవ్ లేదా రిజెక్ట్ కాకుండా ఇంకా పెండింగ్ లో ఉన్నాయో,అట్టి దరఖాస్తులను సంబంధిత అధికారుల లాగిన్ నుండి తిరిగి మీసేవ లాగిన్ కి పంపించబడ్డాయి. కావున అట్టి దరఖాస్తుదారులు మీసేవ కేంద్రం లో మరల డాక్యుమెంట్స్ సమర్పించవలసి ఉంటుందని తెలిపారు . దరఖాస్తుదారునికి మీ సేవలో మళ్లీ డాక్యుమెంట్స్ సమర్పించవలసిందిగా ఆఫీస్ నుండి మెసేజ్ రూపం లో తెలియచేయడం జరిగింది. దీనికి మీసేవ లో ఎటువంటి అదనపు రుసుము లితీసుకొనబడదనిలితెలిపారు.ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం సెప్టెంబర్ 15 నుండి కులం, ఆదాయం, నివాసం, జనన, మరణ, మరియు ఇతర అన్ని రకాల సర్వీసులు ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. సర్వర్ సమస్య పరిష్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని మీసేవ కేంద్రాలను పరిశీలించి మీసేవ నిర్వాహకులతో సాంకేతిక సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మీసేవ నిర్వాహకులు నిర్ణయించిన రుసుము కంటే అధికరుసుముతీసుకోకూడదనిహెచ్చరించారు. సిటిజన్ చార్టర్, మీసేవ లోగో, పవర్ బ్యాకప్, ఇంటర్నెట్, ధరణి ఫ్లెక్సీ స్, పరిష్కారం కాల్ సెంటర్ 1100, తహసిల్దార్ కాంటాక్ట్ నెంబర్స్ నీ తప్పనిసరిగా మీసేవ కేంద్రాలలోపొందుపరచవలెనని తెలిపారు.ఈ కార్యక్రమంలో మీసేవ ఎడిఎమ్ విజయ్ మరియు మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# అటవీసంపదను కాపాడుకోవాలి

### - కూలీన చెట్లను పునర్జీవించేలా చర్యలు చేపట్టాలి..
### - మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్.





ఏటూరునాగారం(మేడారం) సెప్టెంబర్28 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా తాడ్వాయి మేడారం అడవీమార్గంలో ఆగస్టు 30న భారీ పెనుగాలులకు కూలిపోయిన చెట్లను కాపాడుకోవాలని, వాటి స్థానంలో నూతనంగా మొక్కలను నాటాలని, పునర్జీవించేలా చర్యలు చేపట్టాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శనివారం తాడ్వాయి మండలంలోని మేడారం ప్రధాన రోడ్డులో నేలబారిన చెట్లను నాయకులు, రిటైర్డ్ అటవీశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళకాతం, ఆరేబీయాసముద్రంలో జరిగిన గాలుల ఒత్తిడి ఈ ప్రదేశంలో పడడం వల్ల సుమారు 15వందల ఎకరాల వరకు చెట్లు నేలబారాయి అన్నారు. అందమైన అడవి నేలకూలి భయభ్రాంతులకు గురిచేసిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క ఈ కూలిన చెట్ల ప్రదేశాలకు ఎవరు వెళ్లకుండా, ఎవరు కూడా హానీ తలపెట్టకుండా ఇరువైపు కంచెను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం నుంచి క్యాంపన్ నిధులతో ఈ సంరక్షణ చర్యలు చేపట్టాలని అటవీశాఖ మంత్రి సురేఖను కోరారు. స్థానిక ప్రజలు, అటవీశాఖ అధికారులు ఈ కూలినచెట్ల ప్రదేశాల్లో మళ్లీ మొక్కలను పెంచాలని కోరారు. మేడారం సమ్మక్క సారలమ్మ దయతోనే మనం క్షేమంగా ఉన్నామన్నారు. ఆ తల్లి దర్శనానికి వచ్చే భక్తులు సైతం ఇక్కడ వంట చేసుకోవద్దని, నిప్పుపెట్టొద్దని వేడుకున్నారు. మన అడవీని మనం రక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, నాయకులు దుర్గం రమణయ్య, సుధీర్, గోవింద్‌నాయక్, మస్రగాని కుమారస్వామి, కాకులమర్రి ప్రదీప్‌బాబు, తాడూరి రఘు, బాస పుల్లయ్య, భాస్కర్, గండెపల్లి నర్సయ్య, కాతం యాదగిరి, ఖలీల్, చంద్రబాబు, బోజారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం: ఏ.రవీందర్



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 28 కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన దళితుల సమస్యలను పట్టించుకోవటం లేదని దళిత హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రవీందర్ విమర్శించారు. డిహెచ్పిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దళితుల సమస్యలపై శనివారం జిల్లా కలెక్టర్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో దళిత విద్యార్థులకు 25% సీట్లు రిజర్వేషన్ అమలు చేయటం లేదన్నారు. ఎస్సీ నిరుద్యోగులు పెట్టుకున్న పరిశ్రమలకు సబ్సిడీ డబ్బు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు దున్నుతున్న భూములకు సీలింగ్ యాక్ట్ అమలు చేయరాదన్నారు. బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. సాంఘిక సంక్షేమ హాస్టల్లో వసతులు లేవన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలన్నారు. ఇళ్ల స్థలాలు ఇండ్లు రేషన్ కార్డులు దళితులకు ఇవ్వడం లేదన్నారు. సమస్యలను పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నాయకులు శ్రీరామ్, రమేష్, రాజేష్, అన్మగాళ్ళ రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లిఖార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే విజయరమణ రావు

**– ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (నిజం న్యూస్ ):–పెద్దపల్లి జిల్లాలో అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ. మల్లికార్జున స్వామి దేవాలయంలోని మదనపు పోచమ్మ ఆలయం చుట్టూ దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రహరీ గోడకు శనివారం రోజున స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేని అర్చకులు, ధర్మకర్త, మరియు మండలి చైర్మన్, మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు.. అనంతరం ప్రహరీ గోడ నిర్మాణ దాతలను ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు.ధర్మకర్త మండలి సభ్యులు ఎమ్మెల్యే విజయరమణ రావుని గజమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం ఓదెల శ్రీ. మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తమ ఇంటి కులం దైవం కూడా మల్లిఖార్జున స్వామీ వారే అనే ఎమ్మెల్యే తెలిపారు. ఓదెల నుంచి పెగడపల్లి అలాగే ఓదెల మల్లన్న ఆలయం మీదుగా రూ.16 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన పంపించామని త్వరలోనే ఉత్తర్వులు వెలువడతాయన్నారుఆలయం చుట్టూ డబుల్ రోడ్డు నిర్మించి సెంట్రల్ లైట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి ముందుకు వస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి ఆలయ తోడ్పడాలని ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు.ఈ కార్యక్రమంలో ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ వారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు, మల్లిఖార్జున స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అవే మరియా ఇంటర్నేషనల్ స్కూల్ లో ఉచిత వైద్య శిబిరం

**- టెస్టులు చేపించుకుంటున్న తల్లిదండ్రులు,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28(నిజం న్యూస్ )ఉప్పల్:రామంతాపూర్ అవే మరియా ఇంటర్నేషనల్ పాఠశాలలో నక్షత్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది.ఈ ఉచిత వైద్య శిభిరంకు పాఠశాలలోని విద్యార్థులు, తల్లితండ్రులు 350 మంది హాజరై బీపీ,షుగర్,డెంగ్యూ టెస్టులు చేపించుకున్నారు.సామాజిక, సాంఘిక సేవలను అందించడం ఎల్లప్పుడూ ముందుగా నిలుస్తూ తన ఉదార స్వభావాన్ని మరొకసారి చాటి చెప్పినందుకు ప్రధానోపాధ్యాయులు కూరపాటి జయప్రతాప్ ని విద్యార్థుల తల్లితండులు అభినందించారు.

# కొత్తగూడెంలో చేపట్టిన మహాధర్నాను జయప్రదం చేయండి



మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ (నిజం న్యూస్) సెప్టెంబర్ 28 ఎబికేయం యస్ –బి.యం. యస్. పిలుపు మేరకు సింగరేణి హెడ్ ఆఫీస్, కొత్తగూడెం లో చేపట్టిన మహాధర్నాలి ను జయప్రదం చేయండి తేది 30.9.24 ఉదయం 9 నుండి 10.30 వరకుడిమాండ్లు:సి.యం.పి. యఫ్ లో జరిగిన కుంభకోణం పైన సిబిఐ దర్యాప్తుసింగరేణి కీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్కో జన్కో నుండి రావలసిన 33 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి. సంస్థ ఆర్థిక పరిస్థితి, లాభాల ప్రకటన పై శ్వేత పత్రం విడుదల చేయాలి. ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చాలి కార్మికులకు సొంత ఇంటి పథకము, ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్ అమలు చేయాలి. కాంట్రాక్ట్ కార్మికులకు పి. యల్. ఆర్. బోనస్, సామాజిక భద్రత వైద్య సౌకర్యాలు కల్పించాలి.మరియు కార్మికుల సంక్షేమం మొదలగు 16 డిమాండ్ ల పైన తేది.30.09.2024 న సింగరేణి హెడ్ ఆఫీస్, కొత్తగూడెం ఎదుట ఉదయం 9:00 గంటలకు మహా ధర్నా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం నకు జాతీయ, యూనియన్ నాయకులు హాజరు అవుతున్నారు. కావున 'సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్" యూనియన్ శ్రేణులు, మరియు సింగరేణి కార్మికులు అధికసంఖ్యలో పాల్గోని ధర్నా ను విజయవంతం చేయవలిసింది గా విజ్ఞప్తి.

# సిర్పూర్ వాగులో నుండి జోరుగా అక్రమ ఇసుక రవాణా

**- పట్టించుకోని రెవెన్యూ / మైనింగ్ శాఖ అధికారులు**
**- సిర్పూర్/టాక్లి/లింబూర్ గ్రామాల్లో భారీగా ఇసుక డంప్లు**
**- కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు**

( నిజం న్యూస్ సెప్టెంబర్28 ఆకాష్ మద్నూర్ ప్రతినిధి )కామారెడ్డి జిల్లా : యథేచ్ఛగా ప్రకృతి సంపద అయిన ఇసుకను కొల్లగొడుతూ ఇసుక మాఫియా సొమ్ము చేసుకుంటున్నవైనమిది. కామారెడ్డి జిల్లాకు కూతవేటి దూరంగా ఉన్న ఉమ్మడి మద్నూర్ మండల కేంద్రంలోని సిర్పూర్ మంజీర వాగు పరిసర ప్రాంతాలైన ఇక్కడ కొంత మంది అక్రామర్జనే ధ్యేయంగా అలవాటు పడి, కొందరు పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుక రవాణా చేస్తూన్నారు. మండలంలోని సిర్పూర్,మద్నూర్,టాక్లి లో టన్నుల కొద్ది ఇసుకను తరలిస్తూ రూ.లక్షలను వెనకేసుకుంటున్నారు. టేకులపల్లి మండలంలోని గ్రామాలలో సంబంధిత ట్రాక్టర్ ఓనర్లు ఈ ఇసుక దందా జోరుగా నడిపిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.మంజీర వాగులో నుంచి ప్రతి రోజూ ఇసుక రవాణా యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు సైతం అటు వైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలో ఎలాంటి ప్రభుత్వ ఇసుక రిచ్ లేనప్పటికీ ఇసుకాసురులు ప్రతి రోజూ రాత్రి, పగలనే తేడా లేకుండా భారీగా ఇసుకను తోడేస్తూ అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పల్లెల్లోని వినియోగదారుల అవసరమే అవకాశంగా మార్చుకొని అక్రమార్కులు అందినకాడికి దోచుకుంటున్నారు. లోడుకు రూ.4 వేల పైనే ఒక్క ట్రాక్టర్ లోడుకు దొడ్డు ఇసుకకు రూ.3 వేల నుంచి రూ.4వేల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సన్న ఇసుక కావాలంటే అదే వాగులో కూలీలతో పట్టపగలే జాలిపట్టి సన్న ఇసుకను ఒక్కో లోడుకు రూ.5 వేల నుంచి రూ.7వేల వరకు విక్రయిస్తున్నారు. ఇంత దర్జాగా అక్రమార్కులు వాగులోనే ఇసుకను జాలి పట్టి మరి సరఫరా చేస్తున్నారంటే ఇదంతా అధికారులకు తెలియకుండానే జరుగుతుందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇసుక అక్రమ రవాణాకు అధికారులే తెరలేపుతున్నారెమోనని గ్రామాల్లో పలువురు ఆరోపణలు చేస్తున్నారు. సిర్పూర్ మంజీర వాగులో ఇసుకాసురులకు ఒక వరంగా మారిందని, పట్టపగలే ఇసుకను ఇష్టారాజ్యంగా తరలిస్తుండడం గమనార్హం. అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా వల్ల భూగర్భ జలాలు ఆడుగంట్టుతున్నాయని చుట్టుపక్కల రైతులు వాపోతున్నారు. సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యంగా మారిపోయిందని వాగులో



పరిసరాల ప్రాంతాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన రెవెన్యూ, మైనింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో అక్రమార్కులు అదే అదునుగా ఇసుక రవాణా జోరుగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# హిందువులను ఐక్యత పెరగాలి అప్పుడే మన దేవాలయాలు కాపాడుకుంటాము

**- పెద్దపల్లి జిల్లా పురోహిత సంఘం అధ్యక్షులు కొండపాక శ్రీనివాస్ చారి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (నిజం న్యూస్ ): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సుల్తానాబాద్ మండలంలో సాక్షాత్తు కలియుగ దైవమైన తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు అపవిత్రము చేసిన వారిని శిక్షించాలని ఒక రోజు ధర్మదీక్ష కార్యక్రమం పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి పురోహితులు శ్రీనివాసచారి. శ్రావణ్ శర్మ. రమేష్ శర్మ. శంకరా శర్మ. పురహితులు హాజరై దీక్షను ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులలో ఐక్యత పెరిగితే దేవాలయాల్లో ఎలాంటి మోసాలు జరగవని అందుకనే మనమందరం ఐక్యతగా ఉండాలని ఈరోజు తిరుమల లడ్డు అపవిత్రంపై తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా సుల్తానాబాద్ పట్టణంలో సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఒకరోజు ధర్మదీక్ష కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషకరమని అన్నారు. అలాగే హిందూ దేవాలయాలపై ప్రభుత్వాల పెత్తనం ఉండవద్దని సనాతన హిందూ ధర్మ రక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని అందులో హిందూ ధర్మం కోసం



పాటుపడే వాళ్ళు అలాగే సామాజిక కార్యకర్తలను ఎంచుకోవాలని అన్నారు. తిరుమల లడ్డును అపవిత్రం చేసినవారు ఎంతటి వారైన దోషులను తక్షణమే కఠినంగా శిక్షించాలని, ఇలాంటివి పునారావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ సార్ డైరెక్టర్ ముత్యాల రాధా రవీందర్. హిందూ




సంఘాల నాయకులు కూకట్ల నాగరాజు. గోశాల అధక్షులు బండారి సూర్య,గుండ రవీందర్ గాలపల్లి కుమార్. రాచూరి ప్రవీణ్. ఎనగందుల సతీష్ %వీ% సందీప్ శివరాత్రి ప్రసాద్ గోలి శ్రీనివాస్ ఆగండ్ల శంకర్. శెట్టి శ్రీనివాస్, జనార్ధన్. ఆరెపల్లి సర్వేశ్ సిరిపురం రమేష్ ఆడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలందరికీ అవసరమైన పోషకాలు అందించేందుకు పటిష్ట చర్యలు..

**- ప్రతి బుధవారం అంగన్వాడి కేంద్రాల్లో పోషక లోప పిల్లల తల్లి తండ్రులతో సమావేశం..**
**- పోషక లోపం పిల్లల బాలామృతం ప్లస్ తప్పనిసరిగా అందించాలి..**
**- నందన గార్డెన్స్ లో నిర్వహించిన పోషణ మహా 2024 జిల్లా స్థాయి - సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు .**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(నిజం న్యూస్ ) పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి శాసనసభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలందరికీ అవసరమైన పోషకాలు అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని శనివారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని నందన గార్డెన్స్ లో నిర్వహించిన పోషణ్ మహా 2024 జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారితో కలిసి పాల్గొన్న గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే పాల్గొన్నారు.పోషణ్ మహా కార్యక్రమంలో భాగంగా నందన్ గార్డెన్స్ లో నిర్వహించిన గర్భిణులకు శ్రీమంతం, పసిపిల్లలకు అక్షరాభాస్యం కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ మరియు పెద్దపల్లి ఎమ్మెల్యే పాల్గొన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, ప్రతి పిల్లవాడి ఎత్తు, బరువు పరిశీలించి సరైన వివరాలు నమోదు చేయాలని, పోషక లోపాలు ఉన్న పిల్లలకు బాలామృతం తప్పనిసరిగా అందజేయాలని కలెక్టర్ గారు మరియు పెద్దపల్లి ఎమ్మెల్యే గారు అంగన్ వాడి టీచర్లకు సూచించారు. ప్రతి బుధవారం పోషక లోపం ఉన్న పిల్లల తల్లి తండ్రులతో పిల్లల అందించాల్సిన పోషకాహారం, పాటించాల్సిన శుభ్రత పై అవగాహన కల్పించాలని. గ్రామాలలో అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లల జాబితా ఉంటే సేకరించి సమర్పించాలని అన్నారు. అంగన్ వాడి టీచర్లు చేసే కృషి ప్రతి ఒక్కటి గమనిస్తున్నామని , బాగా పని చేసే వారికీ తప్పనిసరిగా మంచి గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గుడ్ల నాణ్యతను పరిశీలించాలని, నాణ్యత లేని, సైజ్ తక్కువ ఉన్న గుడ్లను తిరస్కరించాలని తెలిపారు. పాలు, పప్పు సరఫరా మొదలగు అంశాలలో ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే మా దృష్టికి అలాగే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అనేమియా ఉంటే అవసరమైన పోషకాహారం, మందులు అందజేయాలని కలెక్టర్ తో కలిసి అధికారులను ఆదేశించారు. అంగన్ వాడి కేంద్రాలను పూర్వ విద్యా కేంద్రాలుగా మారుతున్నాయని, కర దీపిక, ప్రియదర్శిని ప్రకారం పిల్లలకు ఆట పాటలతో బోధన అందించాలని అన్నారు. ప్రతి రోజు అంగన్ వాడి కేంద్రాలలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం బోధన జరగాలని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనం నిర్మించేలా అనువైన స్థలం గుర్తించి కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసే బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పసి పిల్లలకు పౌష్టికాహారం సజావుగా అందజేయాలని అన్నారు. సమాజంలో తల్లిదండ్రులు, గురువులకు అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని, పసి పిల్లలకు అంగన్వాడీ టీచర్లకు తొలి గురువులు అవుతారని, ఆ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మహిళా కమిషన్ సభ్యురాలు కే.రేవతి, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సిడిపిఓ లు, అంగన్ వాడి టీచర్లు, సంబంధిత అధికారులు, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మిని శిల్పారామంలో సంస్కృతిక కార్యక్రమాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28( నిజం న్యూస్) ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం గురువు సంధ్య కార్తీక్ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, శ్యామలే మీనాక్షి, తాండవ నృత్యకారి, జతుస్వరం, రామాయణ శబ్దం, కృష్ణం కలయసఖి, ముందుక శబ్దం, దశావతార శబ్దం, జయము జయము మొదలైన అంశాలను కళాకారులూ మానస, స్నిగ్ధ, హరిణి, అష్మిత, హృతిక, శృతి, చరిత,లాస్య, యుక్తిక, ఐశ్వర్య, హంసిని, తీర్ధ, లాస్య, కనిష్క మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసిన మున్నూరు కాపు సంఘ సభ్యులు



వెల్గటూర్ సెప్టెంబర్ 26(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి లోని మున్నూరు కాపు సంఘం పాలక వర్గం ఆధ్వర్యం లో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది. అనంతరం మున్నూరు కాపు సంఘం సభ్యులు లక్ష్మణ్ కుమార్ కు సన్మానం చేయడం జరిగింది. లక్ష్మణ్ కుమార్ సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ ఉప అధ్యక్షులు ఘోరువంతుల సతీష్ , గుర్రం రాజారెడ్డి, గుర్రం సత్తయ్య, సప్ప లింగయ్య,పాదం సంతోష్, హరి ప్రశాంత్, పాదం సత్తయ్య, తర్రా భూమయ్య, ఆశ మల్లేష్,మసర్తి లక్ష్మి, నారాయణ, గోరువంతులా మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (నిజం న్యూస్) కొండ లక్ష్మణ్ బాపూజీ109 జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ తొలితరం ఉద్యమకారుడు, దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పోరాడి అన్ని దశల్లోనూ స్ఫూర్తిగా నిలిచిన, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసిన మహానీయుడని అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ కి నివాళులు అర్పించిన వారిలో ఆర్ ఐ నరసింహ, డిపిఓ సూపర్డెంట్ శంకర్ లాల్, ఆర్ఎస్ఐ లు శివ శంకర్, రాములు, డిపిఓ, డి సి ఆర్ బి సిబ్బంది, అర్మడు రిజర్వు పోలీసులు, తది తరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి గుడి దర్శించి గుడి అభివృద్ధికి లక్ష రూపాయలు ఇచ్చిన డాక్టర్ పైడి ఎల్లారెడ్డి

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం న్యూస్)కామారెడ్డి జిల్లా భుకోన్ పల్లి (సరంపల్లి) గ్రామంలో ఉన్నటువంటి శ్రీ వ్యాధి హారక ఆంజనేయ స్వామి క్షేత్రాన్ని సందర్శించడం జరిగింది డాక్టర్ పైడి ఎల్లారెడ్డి గుడి అభివృద్ధికి లక్ష రూపాయలు అందించారు కామారెడ్డి జిల్లా భుకొన్ పల్లి లో ఉన్నటువంటి శ్రీ వ్యాధి హారక ఆంజనేయ స్వామి క్షేత్రం భూకొన్ పల్లి గ్రామ పెద్దలు ఆహ్వాన మేరకు ఈరోజు శ్రీయుత గౌరవనీయులైన పైడి ఎల్లారెడ్డి గారు ఆంజనేయ స్వామి నీ దర్శించుకొనీ అనంతరం గుడి నీ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష రూపాయలు 1,00,000/- రూపాయిలు గుడి అభివృద్ధికి నేను అందిస్తానని అలాగే ఆ దేవుడికి సేవలు నిరంతరం చేస్తానని ఆయన మాట్లాడడం జరిగిందిజరిగింది గ్రామస్తులు దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు

# బీర్కూరులో భగత్ సింగ్ జయంతి



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం న్యూస్) భరతమాత దాస్య శృంఖలాల విముక్తికై 23 ఏళ్ల కే ఉరికంబమెక్కి భారత మాత ఒడిలో చేరి ప్రజల్లో స్వాతంత్ర కాంక్ష రగిలించిన చైతన్య దీపిక షహీద్ భగత్ సింగ్ గారి జయంతి సందర్భంగా ఈ రోజు బీర్కుర్ మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో భగత్ సింగ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినా బీర్కుర్ మండల అధ్యక్షులు నాగేళ్ల సాయి కిరణ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం యువత భగత్ సింగ్ గారి మార్గంలో నడిచి అయన నీ స్ఫూర్తి ప్రదాత తీసుకొని దేశం కోసం ధర్మ%శీ% కోసం పని చేయాలి అని అయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యోగేష్, బిజెపి సీనియర్ నాయకులు సాయి బాబా, బీర్గొండ, బస్వరాజ్, పండారి, శంకర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హార్థిక సాయం చేసిన డాక్టర్ పైడి ఎల్లారెడ్డి

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం సెప్టెంబర్ 28 (నిజాం చెపుతాం న్యూస్) కామారెడ్డి జిల్లా క్యాసంపల్లి గ్రామస్తుల ఆహ్వాన మేరకు గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో సందర్శించడం జరిగింది ప్రాథమిక పాఠశాలకు అక్షరాల 50 వేల రూపాయలు రూపాయిలు ఆర్థిక సహాయం అందించిన శ్రీయుత గౌరవనీయులైన డాక్టర్ పైడి ఎల్లారెడ్డి ఈరోజు కామారెడ్డి జిల్లా క్యాసంపల్లి గ్రామంలో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాన్ని అందజేయడానికి డాక్టర్ పైడి ఎల్లారెడ్డి గారు విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉండడం జరుగుతుంది ఎందుకంటే నేను కూడా ఒక ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని అని చెప్పుకొచ్చారు సమాజంలో ఇప్పుడున్న డాక్టర్లు ,సైంటిస్టులు, రాజకీయ నాయకులు, మరెందరో ప్రభుత్వ పాఠశాల చదువుకొని దేశానికి సేవలందిస్తున్నారు. అదే బాటలో మీరు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని దేశానికి సేవలు అందించాలని వారు కోరారు అలాగే పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలకు ఎట్లాంటి అవసరాలున్న తన సహా సహకార్యాలు ఎల్లప్పుడు ఉంటుందని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సింగ్ రావు, సర్పంచ్ నారాయణ రెడ్డి, %వఞ% మున్సిపల్ చైర్మన్ మామిండ్ల అంజయ్య ,నాగిరెడ్డిపేట్ మాజీ ఎంపీపీ రాజుదాస్, మరియు గ్రామ పెద్దలు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# చిట్యాల చాకలి ఐలమ్మ విగ్ర ఆవిష్కరణ లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ 28 తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా నిజాంసాగర్ మండల కేంద్రంలోని రజక సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి,పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు..ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, స్థానిక మండల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు..అనంతరం అచ్చంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే గారి సమీక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కిట్ శిక్షణ ప్రారంభం



ఇల్లందు సెప్టెంబర్ 28 (నిజం న్యూస్ ) ప్రతిష్టాత్మకంగా గౌడ గీత పనివారుల కోసం గీత కార్మికుల రక్షణకై కాటమయ్య కిట్ల శిక్షణ ప్రారంభించిన జిల్లా వెనుకబడుల తరగతుల అభివృద్ధి అధికిరీని డి బి సి డి ఓ ఈ ఇందిర వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గీత కార్మికులు వృత్తిరీత్యా చెట్లను ఎక్కే సమయంలో గుండెపోటు ఫిడ్స్ లేదా కాలు స్లీప్ అయిన సేఫ్టీ కిట్ 3500 వెయిట్ ను పగలదని ఈ యొక్క సేఫ్టీ బెల్ట్ వారిని కాపాడుతుందని గీత కార్మికుల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాటమయ్య కిట్ల విషయంలో అవగాహన శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కావున గీత కార్మికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమంలో ఏ బి సి డి ఓ విజయలక్ష్మి ఎక్సైజ్ ఎస్సై అచ్చురావు బి సి వెల్ఫేర్ రవి జూనియర్ అసిస్టెంట్ మనసా లక్ష్మణరావు గౌడ సంఘ సొసైటీ డైరెక్టర్లు ఉమ్మగని హరీష్ బజార్ అంజయ్య వచ్చు కృష్ణ లోకేష్ బాబు రాము బి సత్యనారాయణ శ్రీనివాస్ మరియు గీత కార్మికులు పాల్గొన్నారు

# రేవంత్ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అస్తవ్యస్థం

**- తెలంగాణా ప్రజల చూపు బిజెపి వైపు..**
**- టాప్ గేరులో కార్యకర్తల సభ్యత్వ నమోదు**
**- బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు అర్జునరావు..**

పెద్దపల్లి జిల్లాప్రతినిధి సెప్టెంబర్28(నిజం న్యూస్ ):- పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్ లోని రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజాకర్షక పథకాలు వికటించాయని భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరినగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు మీసా అర్జునరావు అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఎంబి గార్డనులో రెండవ విడత సభ్యత్వ నమోదుపై కార్యకర్తలతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్జునరావు మాట్లాడుతూ, హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి పేదప్రజలపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజలకు ప్రత్యామ్నాయం చూపించకుండా ఇండ్లను పడగొట్టడం అమానవీయమన్నారు. బడానేతలను, వ్యాపారస్తులను వదిలిపెట్టి పేదవారిపట్ల కర్కషంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.

**ప్రజల చూపు బిజెపివైపు..**

ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయ్యిందని అర్జునరావు విమర్శించారు. దీంతో ప్రజల దృష్టిని మరల్చేందుకు హైడ్రా పేరుతో నాటకాలాడుతున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పదినెలల్లోనే పూర్తి వ్యతిరేకతను ఎదురుకొంటోందని, దీంతో ప్రజలు బిజెపి వైపి చూస్తున్నారని పేర్కొన్నారు.

**టాప్ గేరులో సభ్యత్వ నమోదు..**

దేశవ్యాప్తంగా బిజెపి నూతన సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన వస్తోందని, ఇది మోదీ 3.0 పాలనకు నిదర్శనమని అర్జునరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లాలో సైతం సభ్యత్వ నమోదు జోరుగా సాగుతొందని పెద్దపల్లి పట్టణ, మండల పరిధిలోని 101 బూతులకు గానూ 80 బూతుల్లో సభ్యత్వ నమోదు జరుగుతోందని ఆనందం వ్యక్తంచేశారు. అనంతరం 200 సభ్యత్వాలు చేసిన



సీనియర్ నాయకులు బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీషను సన్మానించారు. ఈ సమావేశంలో నాయకులు పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, తుడి రవీందర్, పెండ్యాల రమేష్, అక్కెపల్లి క్రాంతి కుమార్, పెండ్యాల కరుణాకర్, జంగ చక్రధరరెడ్డి, పెండ్యాల కుమార్, మౌటం నర్సింగ్, పుట్ట రవి, శాతరాజు రమేష్, ఎండి పహీం, ములుగూరి రాజవీరు, మోర మనోహర్, రేవెళ్లి సందీప్, మొండెద్దుల జగన్, శ్రీనివాస్ గౌడ్, మోసం శ్రీధర్, ఉపేందర్, స్వతంత్ర కుమార్, కొమిరిశెట్టి రమేష్, బొంకూరి సాగర్, కనుకుంట్ల స్వామి, మెరుగు రవిందర్, చాట్ల కొండల్, వేల్పుల వెంకటేష్, కాసనగొట్టు విజయ్, మంథని క్రిష్ణ, బండ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జై తెలంగాణ ఫిలిం జేఏసీ చైర్మన్ పంజాల జైహింద్ గౌడ్ ఆధ్వర్యంలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత హీరో పైడి జైరాజ్ 115వ జయంతి ఉత్సవాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 28,( నిజం న్యూస్) పంజాల జైహింద్ గౌడ్ మాట్లాడుతూ 16 సంవత్సరాలు నుండి పైడి జైరాజ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నాను, తెలుగు ఫిలిం ఛాంబర్ లో పైడి జైరాజ్ 115 వ జయంతి జై తెలంగాణ ఫిలిం జేఏసీ ఆధ్వర్యంలో. తెలంగాణ కరీంనగర్ జిల్లా సిరిసిల్ల లో జన్మించారు నిజాం కాలేజీలో చదువుకొని ఆ రోజుల్లోనే ముఖి సినిమాలో నటించారు బాలీవుడ్ కి వెళ్లి అక్కడ తన నటన విశ్వరూపం ద్వారా దాదాపు 300 సినిమాల్లో నటించారు హీరోగా నిర్మాతగా డైరెక్టర్ గా తన ప్రతిభను చాటాడు , పైడి జైరాజు 1980లో దాదాసాహెబ్ ఫాల్కే వచ్చింది, మరి ఇప్పుడున్న ప్రభుత్వాలు పైడి జయరాజ్ చరిత్రను విస్మరిస్తున్నారు.ముఖ్యమైన డిమాండ్, రాష్ట్ర ప్రభుత్వం పైడి జైరాజు జయంతి అధికారికంగా నిర్వహించాలి జీవో విడుదల చేయాలి,వారి పేరు మీద ఫిలిం సిటీ నిర్మించాలి , వారి పేరు మీద ఫిలిం అవార్డు ప్రకటించాలి తెలుగు ఫిలిం చాంబర్ ఫిలింనగర్ ప్రాంతంలో వారి విగ్రహం ప్రతిష్టించాలి, అప్పుడే వారికి మన రాష్ట్రం నుండి ఇచ్చే నిజమైన నివాళి గౌరవం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై స్పందించాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని రాష్ట్ర సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని నమస్కరించి కోరుచున్నాను.పైడి జైరాజ్ బయోగ్రఫీకృషి ఉంటే మనుషులు ఋషులౌతారు మహాపురుషులౌతారు తరతరాలకి తరగని వెలుగౌతారు ఇలవేలుపులౌతారు' .. అభియుక్తికి నిలువెత్తు నిదర్శనం పైడి జయ రాజ్ 115వ పుట్టినరోజు సందర్భంగా స్మరించుకుంటూ తెలంగాణ ముద్దు బిడ్డ హీరో పైడి జైరాజ్ తొలితరం బాలివుడ్ హీరో, దాదాసాహెబ్ పాల్కే పురస్కార గ్రహీత, పైడి జైరాజ్ 115వ జయంతి జైరాజ్ కు ఘన నివాళి అర్పిస్తున్నాము.మూకీ చిత్రాలతో ఆరంభమైన పైడి జైరాజ్ నట ప్రస్తానం నటుడు, దర్శకుడు, నిర్మాత, జయరాజ్ ప్రధానంగా హిందీ, మరాఠీ , ఒరియా, బెంగాలి, పంజాబీ, కొంకిణి గుజరాతీ మలయాళం భాషలలో షుమారు 700 చిత్రాలలో నటించారు. భారతీయ చలన చిత్ర చరిత్రలో సుదీర్ఘ కాలం వెండితెరపై వెలిగిన ఘనమైన చరిత్ర జైరాజ్ ది. 1995 లో "గన్ అండ్ గాడ్" ఆయన 86 ఏళ్ళ వయసులో నటించిన చివరి చిత్రం. సుమారు భారతీయ చలనచిత్ర రంగానికి చేసిన సేవలకు గాను ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు తో జైరాజ్ ను ప్రభుత్వం గౌరవించుకొంది. పైడి సుందర రాజు, పైడి దీనదయాళ్ జైరాజ్ కు అన్నయ్యలు.సినిమా వారసత్వం అసలే లేని తెలంగాణ నుంచి జాతీయ స్థాయి నటుడిగా ఎదిగిన కిరీటం. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుమన్, మానిక్ రోషం బాలు, నరసింహారెడ్డి సురేష్ రెడ్డి పంద్యాల



శ్రవణ్ కుమార్ గౌడ్ మమత గౌడ్ లత సునీతార రోహిత గట్టు రామచంద్రరావు,నందనం దివాకర్, నాయకులు పాల్గొన్నారు, దాని గురించి ప్రముఖులకు పైడి జయరాజ్ మెమొంటోలను అందించడం జరిగింది,

# టిప్పర్ అసోసియేషన్ కు సమ్మె నోటీస్ ఇచ్చిన డ్రైవర్లు ఐఎఫ్టియు

**- గత ఏడు సంవత్సరాలుగా పెరగని జీతాలు**

ఇల్లందు సెప్టెంబర్ 28 (నిజం న్యూస్)11-10-2024 నుండి ఏ క్షణానైన నిరవధిక సమ్మెషేక్ యాకుబ్ షావలిజిల్లా ప్రధాన కార్యదర్శిఇల్లందు కే ఓ సి నుండి బొగ్గు టిప్పర్ల ద్వారా ఇల్లందు నవభారత్ బిపిఎల్ తదితర ఫ్యాక్టరీలకు టిప్పర్ల ద్వారా బొగ్గు ట్రాన్స్పోర్ట్ చేస్తున్నా డ్రైవర్ల వేతనాలు పెంచాలని పలుమార్లు డిమాండ్ నోటీస్ ఇచ్చి విజ్ఞప్తి చేసిన జీతాలు పెంచకపోవడంతో ది 11-10-2024 తర్వాత ఏక్షణానైనా జరుగు నిరవధిక సమ్మెలోకి పోతున్నామని సిపిఐఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంస్థ మోటార్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం టిప్పర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి ఆదిత్య నరసింహారావు వెంకటేష్ కు సమ్మె నోటీస్ అందజేశారు అనంతరం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డ్రైవర్ల జీతాలు లేవని దీని మూలాన డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్నారని పలుమార్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులకు వివరించడంతో ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ తో టిప్పర్ అసోసియేషన్ తో చర్చలు జరుగుతున్నాయని కొంత సమయం ఇవ్వాలని అసోసియేషన్ కోరిక మేరకు వాయిదా వేస్తూ వచ్చారణి తిరిగి ట్రాన్స్పోర్ట్ నడుస్తుండడంతో తప్పనిసరి పరిస్థితులలో సమ్మె నోటీస్ ఇవ్వవలసి వచ్చిందని తెలియజేశారు ఇప్పటికైనా టిప్పర్ అసోసియేషన్ వారు సమ్మెను నివారించేందుకు యూనియన్ తో చర్చలు జరిపి వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల అక్టోబర్ 11 వ తారీకు తర్వాత ఏ క్షణానైనా సమ్మెలోకి వెళ్తామని సమ్మె వల్ల తలెత్తే పరిణామాలకు టిప్పర్ యాజమాన్యులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇఫ్టు ఇల్లందు ఏరియా కోశాధికారి శేషయ్య మోటార్ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి బ్రాంచ్ కార్యదర్శి గుగులోత్ మధార్ జాటోత్ రవీందర్ ఏ భాస్కర్ భూక్యా రామకోటి నరసింహారావు దేవేందర్ జి వెంకట్ ఏ వీరన్న తదితరులు పాల్గొన్నారు

# నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



భద్రాచలం సెప్టెంబర్ 28 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడుమోరంపల్లిబంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గంద్రగొడ్డలిపల్లి గ్రామానికి చెందిన మేడిజర్ల సీతకి రూ 8వేల ఆర్థిక సాయం అందించారు. సీత భర్త గత రెండు సంవత్సరాల క్రితం క్యాన్సర్ వ్యాధితో మృతి చెందారు.ఈమెకు ఇద్దరూ కుమారులు నవీన్, వికాస్లు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో తండ్రి చనిపోవడం వలన కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా వున్నందున పెద్ద కుమారుడు నవీన్ చదువు ఆపేసి సెక్యూరిటీ గార్డుగా పని చేస్తూ తల్లి సీతకి ఆసరాగా ఉన్నాడు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా కానీ కనీసం చిన్న కొడుకునైన చదివించాలని, చదువుతోనైన వాళ్ళ తలరాత మారుతుందనే ఉద్దేశ్యంతో డిగ్రీ చదివిస్తున్నారు. కూలీ పనికి వెళ్తే కానీ పూట కూడా గడవని పరిస్థితి వారిది. అలాంటి పరిస్థితుల్లో గత 8 నెలల నుండి సీతని కూడా క్యాన్సర్ మహమ్మారి పట్టి పీడిస్తుంది. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా హైదరాబాద్లో వైద్యం చేయించుకుంటునప్పటికీ అనారోగ్యంతో బాధపడుతూ కూలీ పనులకు వెళ్ళకపోవడంతో కుటుంబ పోషణ, వైద్య ఖర్చులకు కూడా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. తమకు వున్నా చిన్నపాటి పూరీ గుడిసె కూడా వర్షాలకు దెబ్బతినడంతో వుండటానికి ఇల్లు కూడా లేక దాతలు సహాయం చేయగలరని వేడుకుంటుంది. వీరి కుటుంబ దయనీయ పరిస్థితి మా నేస్తం ట్రస్ట్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 8 వేల ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ చింత అంకిరెడ్డి, సభ్యులు అవుల నాగార్జున, జింకల రాంగోపాల్ రెడ్డి, సంకా సురేష్, డి బాల నారాయణరెడ్డి, స్థానిక గ్రామస్తులు బర్ల ప్రభాకర్, పొందు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలకు టీవీ గ్లాసులు ప్లేట్లు వితరణ

టేకులపల్లి సెప్టెంబర్ 28(నిజం చెబుతాం న్యూస్): మండలంలోని రాంపురం గ్రామపంచాయతీలో గల ఎంపిపిఎస్ రాంపురం తండా పాఠశాలకు భూక్య ప్రవీణ్ రాథోడ్ జయంతి సందర్భంగా టీవీ, గ్లాసులు, ప్లేట్లను వితరణగా మండల విద్యాశాఖ అధికారి అజ్మీర జగన్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం రామ్ చందర్, జడ్పీహెచ్ఎస్ సులానగర్ పీడీ భూక్య మంజీలాల్, పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్, జిల్లా కార్యదర్శి కే ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు జి. మోతిలాల్, వీరన్న, గ్రామస్తులు అజయ్ కుమార్, కోటేశ్వరావు, చారి తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన చేస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం



సత్తుపల్లి సెప్టెంబర్ 28 (నిజం న్యూస్) ఈరోజు ఖమ్మం జిల్లా ఖమ్మం ప్రధాన హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మరియు గవర్నమెంట్ డాక్టర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం అదే విధంగా కొన్ని కొన్ని చట్టాలపై మాట్లాడుతూ మానవ హక్కులు వినియోగదారుల హక్కులు సమాచార హక్కు చట్టం పోక్సు చట్టం ఆన్లైన్లో మోసాలు సైబర్ నేరాలు బాల్య వివాహ చట్టం బాల కార్మికుల చట్టం రోగి వైద్యం చేయించుకునే చట్టం తదితర చట్టాలపై మాట్లాడుతూ అవేర్నెస్ మీటింగు పెట్టుటకై అనుమతి ఇవ్వగలరని డాక్టర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ సార్ తో మాట్లాడక చట్టాలపై అవగాహన తెస్తూ పిహెచ్సి లలో పేదవాళ్ళకి సరైన వైద్యం అందడం లేదు దానిమీద అవేర్నెస్ మీటింగులు పెట్టుటకై మీరు పర్మిషన్ ఇవ్వాలని అడగగా ప్రతి ఒక్క మండలాలలో ఉన్న హాస్పిటల్స్ లో అవేర్నెస్ మీటింగు పెట్టుటకై అనుమతి ఇవ్వాలని కోరగా అ ఇచ్చినటువంటి డాక్టర్స్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు



భద్రాచలం సెప్టెంబర్ 28 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతివేడుకలనునిర్వహించాఈసందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే జమలారెడ్డి లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణకు దారి చూపిన దివిటీ వంటి వారని, నిజాం పాలకుల గుండెల్లో నిప్పు కనికని, నిరంకుశత్వ పాలనకు తనదైన శైలిలో పోరాడిన తెలంగాణ ఉద్యమ యోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు బి రవీంద్రబాబు, సీనియర్ సహాయకులు జి రఘుకుమార్, సిబ్బంది జి శ్రీనివాస్, బి వంశీకృష్ణ, టైపిస్ట్ మాధవి, విద్యా శాఖ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామ పంచాయితీ కంప్యూటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ వర్షా బాలకృష్ణ సంస్మరణ సభ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు






భద్రాచలం సెప్టెంబర్ 28 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వైయస్సార్సీపి ఎంపీటీసీ వర్షా బాలకృష్ణ సంస్మరణ సభ కన్నాయి గూడెం లోని వారి స్వగృహం నందు, జరుపగా వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దివంగత వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ,వర్షా బాలకృష్ణ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. మొదటగాగుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ సంస్మరణ సభకు మండల వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు పాల్గొని ప్రియతమ దివంగత ఎంపీటీసీ వర్షా బాలకృష్ణ కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి

## - మిడియం బాబురావు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్



భద్రాచలం సెప్టెంబర్ 28 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మహాదేవపురం 9వ, కాటాయిగూడెం 14వ శాఖ మహాసభలు కాటాయిగూడెం గ్రామంలో కామ్రేడ్ సీతారామ్ ఏచూరి నగర్ లో,కామ్రేడ్ మడివి వరలక్ష్మి ప్రాంగణం రామలింగేశ్వరరావు, మడివి అరజయ్య అధ్యక్షులుగా ప్రారంభమైనవి. మహాసభ ప్రారంభానికి ముందు పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ రామలింగేశ్వరరావు పతావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మిడియం బాబురావు, మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనేక కష్ట నష్టాలను ఓర్చి రైతులు పండించే పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు.కానీ కేంద్ర ప్రభుత్వం తూతూ మంత్రంగా మద్దతు ధర ప్రకటిస్తుందని వారు అన్నారు. ఆయనకు భారతరత్న బిరుదు ఇవ్వటంతోనే చేతులు దులిపేసుకోకుండా ఆయన చెప్పిన విధంగా ఉత్పత్తి ఖర్చుకి అదనంగా 50% కలిపి మద్దతు ధర ప్రకటిస్తే ఇది రైతాంగానికి మేలు కలుగుతుందని, ఇదే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అనివారు అన్నారు. అట్లాగే రాష్ట్రంలో కూడా అందరికీ రుణమాఫీ వర్తింప చేయాలని, వ్యవసాయ బంగారం రుణాలను కూడా పరిగణలో తీసుకోవాలని, వెంటనే రైతుల ఖాతాల్లో రైతుబరణ డబ్బులు జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. అడంగల్ / పహానీల మీద తీసుకున్న వ్యవసాయ రుణాలకు రుణమాఫీ వర్తింప చేయకపోగా కొత్త లోన్స్ ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని దీనివలన ప్రజలకు భారీ స్థాయిలో నష్టం వాటిలే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ మర్మం చంద్రయ్య, ఎలమంచి శ్రీనుబాబు, కాక కృష్ణ, మర్మం సమ్మక్క, లింగరాజు, వీరభద్రం, నాగరాజు, శ్రీరాములు, మడివి ధర్మయ్య, నూపా మహేష్, రమేష్, విజయలక్ష్మి, కమల, తదితరులు పాల్గొన్నారు.

# 5 గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి



భద్రాచలం సెప్టెంబర్ 28 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం కు ఆనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాజుపేట "బీ శాఖ 8వ మహాసభ" డి .సీతాలక్ష్మి అధ్యక్షతనజరిగింది.ఈసందర్భంగా జరిగినసభలోఆయనమాట్లాడుతూ గత పాలకులు నిర్లక్ష్యం ఫలితంగా భద్రాచలం తీవ్రంగా నష్టపోయిందని ఆంధ్ర విభజనలో భాగంగా ఆంధ్రాలో కలిసిన భద్రాచలం కు అనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు ప్రస్తుతం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజుపేట కాలనీలో ఒక భాగం ఆంధ్ర ఒక భాగం తెలంగాణలో ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కరెంటు మీటర్లు, మిషన్ భగీరథ నీళ్లు కూడా వారికి అందుబాటులోకి రాలేదని ఆయన విమర్శించారు. మహాసభ ప్రారంభానికి ముందు పార్టీ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు నాదెళ్ల లీలావతి ఆవిష్కరించగా అమరవీరుల చిత్రపటాలకు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, సీనియర్ నాయకులు ఎంఎస్.నారాయణలుపూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. ప్రారంభ సభలో పార్టీ పట్టణ కార్యదర్శిబాబు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి , ఎన్ నాగరాజు, యు జ్యోతి, జీవనజ్యోతి, ఎస్. భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ని మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, 28 సెప్టెంబర్ ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి లోగల జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డితో మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నియోజకవర్గంలోని తదితర డివిజన్ లలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అందుకు జోనల్ కమీషనర్ సానుకూలంగా స్పందించి పనులు పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజుగౌడ్



మహేశ్వరం, సెప్టెంబర్ 28 నిజం, న్యూస్ ప్రతినిధి: తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల జెన్నాయి గూడ శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవాలయం, శ్రీనగర్ శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసింహ స్వామి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చైర్ పర్సన్ ను ఘనంగా సన్మానించి, ఆలయ పూజారులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ .. మున్సిపాలిటీలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అని ఆమె అన్నారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తుక్కుగూడ మునిసిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, బీజేపీ నాయకులు జె. మాధవ రెడ్డి, ఎడ్ల శ్రీశైలం, రచ్చ నవీన్, పిట్టల శ్రీశైలం, జోగు శివరాజ్, యాదయ్య, కటికల ఆంజనేయులు,బరిగెల శ్రీధర్ గౌడ్, రవి, షాపురం ప్రశాంత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఫరూక్ నగర్ శ్రీనివాస కాలనీలో మహిళా హత్య

## - సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసిపి రంగస్వామి
## - క్లూస్ టీం రాక - సంఘటన స్థలంలో ఆధారాల సేకరణ



షాద్ నగర్ నిజం న్యూస్ ,రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరుక్ నగర్ శ్రీనివాస కాలనీలో గుర్తుతెలియని మహిళ శవం పోలీసులకు లభించింది. కోర్టు పక్కన ఫర్లాంగు దూరంలో ఇళ్ల మధ్యలో ఒక ప్లాస్టిక్ కవర్ లో బ్లాంకెట్ లో చుట్టి శవాన్ని ఇక్కడ పడేసినట్టు పోలీసులు కనుగొన్నారు. మహిళ ఒంటిపై పసుపు రంగు దుస్తులు ఉన్నాయి. సంఘటన స్థలాన్ని శనివారం ఉదయం స్థానిక ఏసిపి రంగస్వామి, సీఐ విజయ్ కుమార్, ఎస్సై శరత్ తదితరులు సందర్శించి శవాన్ని పరిశీలించారు. క్లూస్ టీం కూడా రావడంతో ఆధారాలను సేకరించారు. ఈ సందర్భంగా ఏసీపి రంగస్వామి మీడియాతో మాట్లాడుతూ.. సుమారు 35 నుండి 45 సంవత్సరాల వయసుగల గుర్తుతెలియని మహిళను ఎక్కడో చంపేసి ఇక్కడ పడేసినట్లు ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. మహిళ రెండు చెవులు కత్తిరించి చెవి కమ్మలు తీసివేసిన ఆనవాళ్లు ఉన్నాయని తెలిపారు. స్థానిక సీఐ ఈ కేసు దర్యాప్తు చేస్తారని ఏసిపీ రంగస్వామి తెలిపారు. సైబరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు శంషాబాద్ డిసిపి రాజేష్ తదితరులు పర్యవేక్షణలో కేసు దర్యాప్తు జరుగుతుందని, పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చాక మరిన్ని విషయాలు తెలుస్తాయని ఎసిపి రంగస్వామి మీడియాకు తెలిపారు..

# పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



శేరిలింగంపల్లి, 28 సెప్టెంబర్ ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ కేశవనగర్ మరియు గౌలిదొడ్డి లో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈ రోజు కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సిసిరోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్కు వారు సూచించారు.డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,సీనియర్ నాయకులు భిక్షపతి, శేఖర్,బాలకృష్ణ, హనుమంతు, గణేష్,సుమన్ ప్రసాద్,శ్రీను, రాజు,గోవింద,నగేష్, ఆనంద్, సుధాకర్ ,బాలయ్య, యాదయ్య ,ఎల్లమ్మ, పద్మ,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ల అందజేత



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లి(నిజం న్యూస్ ,)మహిళా అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మహిళలకు ఆర్థిక పురోగతి సాధించే విధంగా తన వంతు సహకారం అందిస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. చిలుకూరు మహిళా ప్రాంగణం వారి ఆధ్వర్యంలో షాద్ నగర్ మహిళలకు గత మూడు నెలలుగా టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులలో ఆలియా సుల్తానా బేగం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించి వారికి సర్టిఫికెట్ల ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉమెన్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, టీజీ డబ్ల్యూ సి డి సి మేనేజర్ విజయశ్రీ, చిలుకూరు మేనేజర్ శైల కుమారి, ఆలియా సుల్తానా, న్యాయవాది సబియా సుల్తానా ఈ కార్యక్రమంలో శిక్షణ పొందినమహిళలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక పురోగతి సాధించే విధంగా స్వయం ఉపాధి రంగంలో అవకాశాలు వెతుక్కుంటూ ఇలాంటి గొప్ప అవకాశాలను సద్వినియోగం చేసుకున్న తీరు మంచిదని అన్నారు. మహిళలు ఆర్థిక పరిపుష్టి కలిగితేనే సమాజం బాగుపడుతుందని అన్నారు.

# షాహిద్ భగత్ సింగ్ ఘనంగా 117 వ జయంతి కార్యక్రమం

## - భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం.
## - గద్దర్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు సి ఎల్ యాదగిరి.



మహేశ్వరం, సెప్టెంబర్ 28 నిజం, న్యూస్ ప్రతినిధి:భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పయనించాలని గద్దర్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు సిఎల్ యాదగిరి అన్నారు. శనివారం అంబేద్కర్ నగర్ కాలనీ, పాత ఆల్వాల్ లో జరిగిన భగత్ సింగ్ జయంతి, మరియు గుఱ్ఱం జాషువాగారి జయంతిలను పుర స్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.గద్దర్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు సి.యల్. యాదగిరి మాట్లాడతూ .. స్వాతంత్రం అంటే అధికార మార్పిడి కాదు అందరికి సమానత్వం విద్యా, ఉద్యోగం, ఆరోగ్యం, స్వేచ్ఛా అని నిన్నది స్తూ, ఉరికోయ్యను ముద్దాడిన భగత్ సింగ్ ను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ఆయన సూచించారు. ద్యాస శృంఖనాల విముక్తికై దేశ స్వతంత్రం కోసం తన ప్రాణా లను తృణప్రాయంగా ఆ ర్పించి, ఉరికంభపై కూడ గర్జించి, ఇంక్వి లాబ్ జిందాబాద్ అని నిన్నదించి ఆంగ్లేయుల వెన్నులో వణుకు పుట్టిచ్చిన విప్లవ వీరుడు, మహా నుభావుడు,భారతమాత ముద్దు బిడ్డా, స్వతంత్ర సమర యోధుడు భారత స్వాతంత్ర సాధనలో భగత్ సింగ్ చూపిన దైర్యం మను షులను చంపగలరేమో కానీ వారి ఆదర్శలను ఆశయాలను,ఆలోచనలను మాత్రం కాదనీ ఆయన తెలిపారు.భగత్ సింగ్ కు పూలదండలు కాదు భగ త్ సింగ్ ను చదువుదాం, చదివి ద్దాం జీవితాన్ని ప్రే మిస్తాం, మరణాన్ని ప్రేమిస్తాం,మేము మరణించిన ఎర్రపూల వానంలోన పువ్వులయి పుస్తాం అని ఆయన పేర్కొన్నారు. ఉరికంబాన్ని ఎగతాళి చేస్తాం,నిప్పురవ్వాలా మీద నిదురిస్తాం అని ఆయన నినదించారు.ఈ కార్య క్రమంలో కే.డి.రమేష్, జి.రాజయ్య, సి.యల్.కృష్ణ, బంటు వెంకటేష్, డోలక్ విజయ్,ఏ అవిలయ్య, రై ల్వే బాలరాజు,వరంగల్ గద్దర్ సాంబాయ్య, నల్లమల్ల మురళి.బి రంగారెడ్డి, శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ విజయభారతి అస్తమయం సమాజానికి తీరని లోటు

## దళిత స్త్రీ శక్తి కన్వీనర్ గెడ్డం ఝాన్సీ.
## - సీనియర్ జర్నలిస్టు బండారు రాజు.

మహేశ్వరం, సెప్టెంబర్ 28 నిజం, న్యూస్ ప్రతినిధి:దివంగత హక్కులనేత బొజ్జా తారకం సతీమణి డాక్టర్ విజయభారతి అస్తమయం సామాజిక ఉద్యమకారులకు తీరనిలోటని దళిత స్త్రీ శక్తి కన్వీనర్ గెడ్డం ఝాన్సీ, సీనియర్ జర్నలిస్టు బండారు రాజు అన్నారు. డాక్టర్ విజయభారతి తెలుగు అకాడమీ డైరెక్టర్ గా ప్రముఖ రచయిత్రి గా సమాజానికి అనేక సేవలందించారని వారు కొనియాడారు. సామాజిక ఉద్యమకారులకు ఆత్మగౌరవ ఉద్యమాలకు ఆమె రచనలు స్ఫూర్తిగా నిలిచాయని వారు తెలిపారు. హక్కులనేత బొజ్జ తారకం భార్యగా అదే స్ఫూర్తితో అనేక రచనలు చేసి మంచి పేరు తెచ్చుకున్నారని ఈ సందర్భంగా వారు వివరించారు. ప్రస్తుతం విజయభారతి కుమారుడు



రాహుల్ బొజ్జ తెలంగాణలో సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారనీ పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలకు తల్లి లాంటి విజయభారతి కనుమూయడం అట్టడుగు వర్గాలకు తీరని లోటని వారు ఈ సందర్భంగా ఆమెకు వారు ఘన నివాళులర్పించారు. ప్రతి ఒక్కరు బొజ్జతారకం, బొజ్జ విజయభారతి అడుగుజాడల్లో నడవాలని వారు కోరారు.



# ఏ పి,మంత్రి అచ్చం నాయుడుని కలిసిన భాగం రాకేష్

## - భాగం ఫౌండేషన్ సేవలకు అచ్చం నాయుడు ప్రశంస



బోనకల్, సెప్టెంబర్ 28. నిజం చెపుతాం:ఆంధ్రప్రదేశ్ అధికార పార్టీ నాయకులు, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడును గోవిందపురం (ఏ) గ్రామానికి చెందిన భాగం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎన్నారై భాగం రాకేష్...అచ్చం నాయుడి స్వగృహంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి వందరోజుల ప్రజా రంజక పాలన పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని గుర్తు చేస్తూ భాగం రాకేష్ అచ్చం నాయుడుకు పుష్పగుచ్చమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖమ్మం జిల్లా తేదేపా పార్టీ బలోపేతానికి జిల్లా శ్రేణులు ఎలా పని చేస్తున్నారని రాకేష్ ను అడిగి కొంత సమాచారం సేకరించారు. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు. భాగం సేవా ఫౌండేషన్ పేరుతో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండాలని భాగం రాకేష్ ను అభినందించి, ప్రోత్సహించారు ఈ కార్యక్రమం లో రామిశెట్టి రవి, కావూరి సాయి శశాంక్. వెడ్డెబోయిన ఉపేంద్ర పాల్గొన్నారు.

# యోగా బోధకులకు ఆహ్వానం.

భద్రాచలం సెప్టెంబర్ 28 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్ర ఆయుష్ ప్రభుత్వ వైద్యశాలలు (హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ) నందు 842 యోగ భోధకుని నియామకము కొరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో 421 పురుషులు మరియు 421 మహిళలు యోగ భోధకులను భర్తీ చేయనున్నారు. వీటిని పూర్తిగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఒక సంవత్సరకాలం నియమిస్తారు.పురుషులకు నెలకు 32 యోగ తరగతులు, మహిళా ఇన్స్ట్రక్టర్లకు 21 తరగతులు బోధించాల్సి ఉంటుంది. ప్రతి క్లాసు ఒక గంట ఉంటుంది. ఒక క్లాస్ కి పారితోషికంగా 250 రూపాయలు ఉంటుంది. అభ్యర్థులు టెన్త్ కానీ ఇంటర్ కానీ పాస్ అయి ఉండాలి. స్థానికులకు ప్రాధాన్యం. యోగా నందు గుర్తింపు పొందిన సర్టిఫికెట్ ఉండాలి. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు 12 మంది పురుషులు మరియు 12 మంది మహిళ భోధకులను నియమిస్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలు ఆర్లగూడెం, అశ్వాపురం, భద్రాచలం,నాగుపల్లి, ఆర్ కొత్తగూడెం, చుంచుపల్లి, హొమియో వైద్యశాలలు అశ్వారావుపేట, భద్రాచలం, ఇల్లందు, యునాని వైద్యశాలలు భద్రాచలం పాపకొల్లు ప్రదేశాలలో ఖాళీలు ఉన్నాయి. ప్రతిభ ఆధారంగా ఈ నియామక ప్రక్రియని కమిటీ నియమిస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం ఉమ్మడి జిల్లాకు సంబంధించిన నియామక పరీక్ష ఈనెల 30వ తారీఖున ఖమ్మంప్రభుత్వహొమియోవైద్యశాలభవనంనందుఉదయం10గంటలనుండిప్రారంభమవుతుంది.ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను డిస్టిక్ ఇంచార్జ్ డాక్టర్ బి వెంకటేశ్వర్లు (9949379353)కి మేనేజర్ మహేష్ గౌడ్ (9063238363) స్వయంగా గాని వాట్సప్ ద్వారా గాని అందజేయాలి.

# మాజీ మండల కార్యదర్శి అమరజీవి యాసా కొండలరావు ఘనంగా మూడో వర్ధంతి



సెప్టెంబర్28(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం సిపిఎం మాజీ మండల కార్యదర్శి మాజీ ఎంపీటీసీ యాసా కొండలరావు మూడవ వర్ధంతిని ఈరోజు సిపిఎం పార్టీ జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది వర్ధంతి సందర్భంగా కొండలరావు స్తూపనికి పార్టీ సీనియర్ నాయకులు బొల్లు లక్ష్మయ్య పూలమాల వేసి నివాళులుఅర్పించారు పార్టీ జెండాను మండల కార్యదర్శి యాసా నరేష్ ఆవిష్కరణ చేసారు మండల కమిటీ సభ్యులు వల్లమల్లచందర్ రావు అధ్యక్షతన జరిగిన సభలో నరేష్ మాట్లాడుతూ జూలూరుపాడు మండలం లో పార్టీ నిర్మాణం చేసే దానిలో భాగంగా పెద్దలు ఐల్లయ్య,గుగులోత్ ధర్మ, చావా సత్యం తోకలిసి పనిచేసారని ప్రజా సమస్యల పై అయన అనేక పోరాటాలు చేసారని కొనియాడారు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని, సూరారం గ్రామానికి రోడ్డులు కరెంటు,ఇళ్ల సమస్యలు అదేవిదంగా మండలం లో మార్కెట్ దండా కు వ్యతిరేకంగా మార్కెట్ ఏర్పాటు చేయాలనీ పోరాటాలు నిర్వహించిన ధన్యజీవి అని కొనియాడారు అదేవిదంగా పోరాటాల్లో ప్రజలు విద్యార్థులు రైతులు, మహిళలు పాల్గొనటమే కొండలరావు కిఇచ్చే నిజమైన నివాళిఅని అన్నారు కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి, భానోత్ మధు,గడిదేశీ కనకరత్నం,ఇల్లంగి సీతారాములు,దానయ్య, అభిమిత్ర,ఇస్లావత్ భద్రు,పవన్,వేములరాజు, ఆలకుంట ముత్తయ్య, చీమకుర్తి చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో కార్ మెకానిక్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

## - నూతన అధ్యక్షుడిగా డేగల శివ ఎన్నిక.



భద్రాచలం సెప్టెంబర్ 28 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో కార్ మెకానిక్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక చేసుకున్నారు. కార్ మెకానిక్ యూనియన్ సభ్యులు అధ్యక్షుడిగా డేగల శివనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ కే జావిద్ పాషా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడు డేగల శివ మాట్లాడుతూ కార్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు వృత్తిలో ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త వహిస్తూ పని చేసుకోవాలని అంతేకాకుండా మన దగ్గరికి వచ్చే కస్టమర్లని మంచి వ్యక్తిత్వంతో మంచి పేరు గౌరవం సంపాదించుకోవాలని తన మాటల్లో తెలిపారు.ఎన్నుకున్న వారిలో రమేష్, ఫన్నీ, ఆలీ, ముస్తఫా, జాకీర్, రాజు, నవీన్, సందీప్, చంటి, చారి, విష్ణు, హరి, ఓ శ్రీ ప్రసాద్ ఎన్నుకున్నారు.